ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

అన్నమయ్య

జిల్లా వార్తలు

5

బుధవారం 29 అక్టోబరు 2025



ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దేరు

● ములకలచెరువు-తంబళ్లపల్లె మార్గంలో రాకపోకలు బంద్




చౌడసముద్రం సమీపంలో రోడ్డుపై పెద్దేరు ప్రవాహంతో నిలిచిపోయిన వాహనాలు

మలకలచెరువు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న వర్షానికి పెద్దేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ములకలచెరువు-తంబళ్లపల్లె మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. తుఫాను ప్రభావంతో మండలంలోని చౌడసముద్రం సమీపంలోని పెద్దేరు రోడ్డుపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ములకలచెరువు నుంచి నియోజకవర్గ కేంద్రమైన తంబళ్లపల్లెకు వాహనాలు, ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగించడానికి వీలు లేకుండాపోయింది. దీంతో వాహనాలు ఇరువైపులా నిలిచిపోయాయి. చేసేది లేక ఇతర మార్గాల్లో ప్రయాణించారు. అలాగే మద్దినాయనిపల్లె పెద్ద చెరువు మొరవ ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు కలుగుతున్నాయి. దీంతో ఎంపీడీవో హరినారాయణ, తహసీల్దార్ ప్రదీప్, ఎస్‌ఐ నరసింహుడు చెరువు మొరవను పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు.

మొరాయించిన బాహుదా గేటు

● వృథాగా వెళ్లిపోయిన ప్రాజెక్టులోని నీరు

● 9 గంటలు శ్రమించి సమస్యను పరిష్కరించిన అధికారులు



రెండవ గేటు మొరాయించడంతో వృథాగా వెళుతున్న నీరు

నిమ్మనపల్లి అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): బాహుదా ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో ఇరిగేషన్ అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు. అయితే మంగళవారం ఉదయం రెండవ గేటు ఎత్తే సమయంలో మొరాయించి కిందకు, పైకి వెళ్లకుండా స్ట్రక్ అయిపోయింది. దీని కారణంగా దాదాపు 2 అడుగుల మేర బాహుదా ప్రాజెక్టులోని దిగువకు వృథాగా వెళ్లిపోయింది. అయితే దాదాపు 9 గంటల పాటు శ్రమించిన అధికారులు గేటుకు మరమ్మతులు చేసి గేటును కిందకు దించారు. రెండవ గేటు కిందకు దిగకపోయి ఉంటే బాహుదా పరీవాహక ప్రాంతాలు నీటితో నిండి ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లి ఉండేది. గ్రామస్థులు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారలు ప్రాజెక్టు నిండే సమయంలో మాత్రమే వస్తున్నారని మిగిలిన సమయాల్లో వారు కనిపించడం లేదని కనీసం ఒక లష్కర్‌ను అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇరిగేషన్ ఏఈ శ్రీహరిరెడ్డిని వివరణ కోరగా మెకానిక్ వచ్చారని త్వరలోనే గేటును పూర్తి స్థాయిలో మరమ్మతులు చేస్తామని తెలిపారు.

24 గంటలు అప్రమత్తంగా ఉన్నాం

● ప్రజల భద్రత, నష్ట నివారణకు ముందస్తు చర్యలు

● సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి



మదనపల్లె టౌన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను తీరం దాటనున్న నేపథ్యంలో మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో ప్రభుత్వ అధికారులు అందరూ 24 గంటలూ అప్రమత్తంగా ఉన్నామని సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి తెలిపారు. మంగళవారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం వద్ద అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సబ్ కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో బాహుదా, పెద్దేరు ప్రాజెక్టులు దాదాపు నిండిపోయాయని ముందు జాగ్రత్తగా బాహుదా ప్రాజెక్టు వద్ద మూడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నామన్నారు. బాహుదా, పెద్దేరు ప్రాజెక్టు నీరు రోడ్డు దాటే ప్రాంతాల్లో పోలీసు, రెవెన్యూ అధికారులను పెట్టి అటువైపు వాహనదారులను హెచ్చరిస్తున్నామన్నారు. హంద్రీ-నీవా పరివాహకం ఎక్కువగా వున్న బి.కొత్తకోట, కురబలకోట మండలాల్లో ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ, ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఎక్కడైనా కాలువ తెగే పరిస్థితి ఉంటే వెంటనే మరమ్మతులు చేసేందుకు ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్లను సిద్ధంగా ఉంచామన్నారు. మదనపల్లె మండలంలోని కదిరమ్మ, వెంకటమ్మ, మేడిపల్లె చెరువులను నిత్యం పరిశీలిస్తున్నామని, పట్టణంలోని కోమటివానిచెరువు పరిస్థితిపై ప్రతి గంటా ఆరా తీస్తున్నామన్నారు. ప్రతి మండలంలో కంట్రోల్ రూంల వద్ద అధికారులు 24 గంటల పాటు అందుబాటులో ఉన్నారని, ఏదేని అత్యవసర పరిస్థితి వస్తే ప్రజలు ఆయా కంట్రోల్ రూం నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. ప్రతి మండలంతో పాటు పట్టణంలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఎవరైనా ఆశ్రయం పొందితే వారికి మూడు పూటలా భోజనం, వసతులు కల్పిస్తామన్నారు. చెరువులు నిండిన పరిస్థితిపై జలవనరుల, రెవెన్యూ శాఖల అధికారులతో నివేదికలు తీసుకుంటున్నామన్నారు.

జిల్లాలో ముసురేసింది...

● పెద్దగా కనిపించని తుఫాన్ ప్రభావం

● అధికారులు అప్రమత్తం

● చెరువులు, కుంటల పరిశీలన

● అందుబాటులో ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు

● నీళ్లు ప్రవహిస్తున్న మార్గాల్లో రోడ్ల మూసివేత



రాజంపేటలోని ఆకేపాడు ప్రాంతంలో వర్షానికి నేలవాలిన వరి పంట



రైల్వేకోడూరు పాతబస్టాండు వద్ద రోడ్డుపై వర్షపు నీరు

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో ముసురేసింది. సోమవారం జిల్లాలో ఈ తుఫాన్ ప్రభావం పెద్దగా కనిపించలేదు. మంగళవారం ఉదయం నుంచి ఓ మోస్తరుగా వర్షం పడుతోంది. రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాలలో సుమారు 20 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. జిల్లాలో మిగిలిన ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా తుంపర పడుతూనే ఉంది. దీంతో ప్రజలు సాధారణ జీవనానికి ఇబ్బంది పడ్డారు. బాహుదానది పరీవాహక ప్రాంతంలో రోడ్లపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నందలూరు, పెనగలూరు మండలాల్లో కలెక్టర్, ఎస్పీలు పర్యటించి తుఫాన్ పరిస్థితులను పరిశీలించి అధికారులకు తగిన సలహాలు ఇచ్చారు.

పల్లంపాడులో కలెక్టర్, ఎస్పీ

పెనగలూరు మండలం పల్లంపాడులో మంగళవారం సాయంత్రం కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పర్యటించారు. గతంలో అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయినపుడు ఈ గ్రామం తీవ్రంగా నష్టపోయింది. దీంతో మొంథా తుఫాన్ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కలెక్టర్, ఎస్పీ ఈ గ్రామానికి వచ్చారు. ఈ తుఫాన్ సమయంలో పల్లంపాడు ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనూ ఏరుదాటి ఊర్లోకి ప్రయాణాలు చేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామం మొత్తానికి అవసరమైన రేషన్ సరఫరా చేస్తామని, గ్రామస్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఇక్కడ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా రెండు బోట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా నందలూరు మండలం కన్యకచెరువును పరిశీలించారు. వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చెరువులు, వాగులు, కుంటలు, ఇతర నీటినిల్వ ప్రాంతాలలో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలకు పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ స్థాయి అధికారులను ఆదేశించారు.

తుఫాన్ ప్రభావంతో ఓ మోస్తరుగా స్థాయిలో వర్షాలు పడుతున్నాయి. రైల్వేకోడూరులో గుంజన నది ప్రవహిస్తోంది. ములకలచెరువులో పెద్దేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ములకలచెరువు-తంబళ్లపల్లె మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. సిద్దవటం మండలంలోని పెన్నానది హైలెవల్ కాజ్‌వే, తాటిపల్లె బీసీ కాలనీ, ఇతర ప్రాంతాలలో కడప ఆర్డీవో జాన్‌ఇర్విన్, తహసీల్దార్ తిరుమల బాబు పరిశీలించారు. నిమ్మనపల్లె మండలంలో తుఫాన్ ప్రభావం పెద్దగా లేదు. అయితే బాహుదా ప్రాజెక్టు నిండి ఉండడంతో గేట్లు ఎత్తే సమయంలో రెండవ గేటు మొరాయించి కదలకుండా స్ట్రక్ అయిపోయింది. గంటల పాటు శ్రమించిన ఇరిగేషన్ అధికారులు మధ్యాహ్నం రెండు గంటలకు పూర్తి స్థాయిలో గేట్లను మూసివేశారు. కలకడ మండలంలో బాహుదానది ఉధృతి కారణంగా కలకడ మండలం పాపిరెడ్డిగారిపల్లె, కలికిరి మండలం మహల్, కలకడ నుంచి కేవీ పల్లె మండలం తువ్వపల్లె మార్గాలలో రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు ఆ ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేసి హెచ్చరికలను ఏర్పాటు చేశారు. పెద్దమండ్యంలోని కుషావతి నది ప్రవాహ ప్రాంతాన్ని అధికారులు పరిశీలించారు.

అధికారులు అప్రమత్తం

జిల్లా యంత్రాంగం మొత్తం మొంథా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నారు. పీలేరు మండలంలో ఇప్పటికే మొరవలుపోతున్న పీలేరు అయ్యప్పనాయని చెరువు, అగ్రహారం పెద్ద చెరువు, పింఛా నదిని ఆర్డీవో శ్రీనివాస్ పరిశీలించారు. రాయచోటి మండలం గుంటిమడుగు, కాటిమాయకుంట ప్రాంతాలలో తహసీల్దార్ నరసింహకుమార్ పర్యటించి పలు కుంటలు, చెరువులను పరిశీలించారు. ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా మొత్తం ఎక్కడికక్కడ అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. వర్షంతో చాలాచోట్ల వరి పంట నేలవాలింది. వరి, వేరుశనగ పంటలు తుఫాన్ సమయంలో దెబ్బతినకుండా ఉండేందుకు.. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు 2, 3 రోజులుగా అన్ని గ్రామాలలో రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిట్వేలి మండలంలో కె.కందులవారిపల్లె పంచాయతీలో మూడు హెక్టార్లలో జరిగిన వరి పంట నష్టాన్ని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ పరిశీలించారు.



పెనగలూరులోని పల్లంపాడు గ్రామ పరిస్థితిపై ఆరా తీస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, సబ్ కలెక్టర్ భావన



పెద్దమండ్యం కుషావతి నది ప్రమాద ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీపీవో రాధమ్మ, ఎంపీడీవో శ్రీధర్‌రావు తదితరులు



ఒంటిమిట్ట మండలంలో సోమశిల బ్యాక్‌వాటర్‌ను పరిశీలిస్తున్న కడప ఆర్డీవో జాన్ ఇర్విన్

చట్టానికి లోబడి విధులు నిర్వర్తించాలి

విజిలెన్స్ అవగాహనా వారోత్సవంలో డీఆర్‌వో

రాయచోటి (నేతాజీ సర్కిల్), అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం ఉద్యోగులు చట్టానికి లోబడి విధులు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌వో) మధుసూదన్‌రావు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసీబీ కేసుల్లో పట్టుబడిన అధికారులు, సిబ్బంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాను స్వయంగా చూశానని తెలిపారు. నూతనంగా విధుల్లో చేరుతున్న అధికారులు, సిబ్బంది చట్టానికి లోబడి విధులు నిర్వర్తించాలని, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కడప రేంజ్ ఏసీబీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా విజిలెన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు వారోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అధికారుల స్థాయి నుంచి నాల్గవ తరగతి స్థాయి ఉద్యోగుల వరకు అందరూ చట్టానిక లోబడి పనిచేయాలన్నారు. ఏసీబీ కేసులో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని వాటన్నింటి నుంచి బయటపడడానికి కనీసం 15 సంవత్సరాలపైన సమయం పడుతుందని తెలిపారు. ఉద్యోగులందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు అవినీతి కేసులపై ఫిర్యాదు చేసేందుకు 1064, 9440446191 నెంబర్లను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌వో మధుసూదన్‌రావు, చిత్రంలో ఏసీబీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు

నేడు యథావిధిగా పాఠశాలలు

● జిల్లా విద్యా శాఖాధికారి సుబ్రహ్మణ్యం

రాయచోటి (నేతాజీ సర్కిల్), అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను యథావిధిగా నిర్వహించాలని జిల్లా విద్యా శాఖాధికారి కె.సుబ్రహ్మణ్యం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో తుఫాన్ ప్రభావం వల్ల 27, 28వ తేదీలు రెండురోజుల పాటు ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ఇచ్చామన్నారు. బుధవారం నుంచి అన్ని పాఠశాలలు నిర్వహించాలని ఎంఈవోలకు, అధికారులకు తెలిపారు.

మఠాధిపతి నియామకానికి అభిప్రాయ సేకరణ

బ్రహ్మంగారిమఠం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠానికి మఠాధిపతి నియామకానికి మంగళవారం దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ చేపట్టారు. వీరభోగ వసంత వెంకటేశ్వరస్వామి శివైక్యం చెందడంతో దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి మఠాధిపతి అంశంపై కుటుంబ సభ్యుల్లో ఐక్యత లేక కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం చేపట్టిన అభిప్రాయ సేకరణకు స్వామి వారి భక్తులు, శిష్యులు, కందిమల్లయ్యపల్లె ప్రజలు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా వచ్చి ఆధార్‌కార్డు, అర్జీ రూపంలో తమ అభిప్రాయాలను వెల్లడించారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

● తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

● గోరాన్‌చెరువులో 100 కుటుంబాలు టీడీపీలో చేరిక



గోరాన్ చెరువులో మంత్రి మండిపల్లి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నేతలు


గాలివీడు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మండలంలోని గోరాన్‌చెరువు పంచాయతీలో పర్యటించి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ దాసరి చిన్నపరెడ్డి గృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం కొరకు వెలిగల్లు జలాశయం నుంచి గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, సంబేపల్లె, చిన్నమండెం, రాయచోటి రూరల్ మండలాల్లోని 700కు పైబడి పల్లెలకు జల్ జీవన్ పథకం కింద రూ.400 కోట్లతో పైపులైన్ల ద్వారా మంచి నీటి సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం తుఫాన్ వల్ల ఎక్కువ నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తోందని, ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ పార్థసారధిరెడ్డి, మాజీ సర్పంచులు మహమ్మద్‌రియాజ్, శ్రీనివాసరాజు, జగన్నాధరెడ్డి, మాజీ వక్ఫ్‌బోర్డు మెంబర్ మహబూబ్‌బాషా, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు రాంమోహన్‌నాయుడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 100 కుటుంబాలు టీడీపీలో చేరిక

గోరాన్‌చెరువు మాజీ సర్పంచ్ దాసరి నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో 100 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోనే ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదేనని పాత కార్యకర్తలతో పాటు కొత్తగా చేరుతున్న కార్యకర్తలకు కూడా సముచిత స్థానం కల్పిస్తానని ఆయన భరోసా ఇచ్చారు

రూ.37 కోట్లతో నూతన అతిథి భవనం

● పాలకమండలి సమావేశంలో ఆమోదం



ఒంటిమిట్టలోని కోదండరామాలయం

ఒంటిమిట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఒంటిమిట్టలో భక్తులకు ఆధునిక వసతులతో కూడిన నూతన అతిథి భవన నిర్మాణానికి టీటీడీ పాలకమండలి ఆమోదం తెలిపింది. మంగళవారం తిరుమలలో టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఒంటిమిట్ట ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.37 కోట్ల వ్యయంతో 100 గదులను ఆధునిక వసతులతో నిర్మించేందుకు నిధులు కేటాయించారు. అలాగే కోదండరామాలయం వద్ద భక్తులకు మరింత ఆహ్లాదకర ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించేందుకు రూ.2.96 కోట్లతో రూ.1.35 ఎకరాల్లో పవిత్ర వనం ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు సరైన వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో టీటీడీ అదికారులు 100 గదుల అతిథి భవనాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనను పరిశీలించిన టీటీడీ పాలకమండలి మంగళవారం గదుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీంతో మండల ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సాగుతా...

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య



అభినందన సభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

కడప మారుతీనగర్, అక్టోబరు 28 (ఆంధ్ర జ్యోతి): ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ముమ్ముందుకు సాగుతానని సీపీఐ రాష్ట్రకార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం మొదటిసారి కడపకు వచ్చిన ఆయనకు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర ఆధ్వర్యంలో మంగళవారం నగర హరిత హోటల్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ చిన్నతనం నుంచి హరి జన, గిరిజన దళిత పేద బడుగు వర్గాలు, విద్యార్థులు, కార్మిక కర్షక రైతుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశానన్నారు. భవిష్యత్తులో సైతం అదే పోరాట పటిమను అనుసరిస్తానని చెప్పారు. ముఖ్యంగా చట్టసభల్లో ప్రశ్నించే హక్కు గతంలో లెఫ్ట్ పార్టీలకు ఉండేదని, తిరిగి అలాంటి రోజుల రావాలనే తపనతో అడుగులు వేస్తామన్నారు. జిల్లా ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యలపై రాష్ట్ర కేంద్ర స్థాయిలో పోరాటానికి ఉపక్రమిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి బడుగు బలహీన వర్గాల తో పాటు ఏఐఎస్ఎఫ్, విద్యార్థి సంఘంలో రాటుదేలి ఇవాళ సీపీఐ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుంచే పట్టుదలతో అంచెలంచెలుగా ఈశ్వరయ్య ఎదిగారన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధనరెడ్డి, హరిప్రసాద్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలు కార్మిక రైతు సమస్యలపై ఈశ్వరయ్య అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రస్థాయికి చేరుకోవడం హర్షణీయమన్నారు. టీడీపీ సీనియర్ నేత అలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలకు కడప జిల్లా పెట్టింది పేరని ఇప్పుడు వారి సరసన ఈశ్వరయ్య నిలవడం అభినందనీయమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజాసమస్యలే పరమావధిగా ఎంచుకుని పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరు సాగించిన ఈశ్వరయ్య సేవలు అనితర సాధ్యమన్నారు. ఈసందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్యను పలు పార్టీల, ప్రజా సంఘాల నాయకులతో పాటు పలువురు నేతలు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

గండికోట నుంచి నీరు విడుదల



మైలవరానికి నీరు విడుదలవుతున్న దృశ్యం

కొండాపురం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టు నుంచి మైలవరం జలాశయానికి మంగళవారం 5,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఈఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోకి జీఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా 2,800 క్యూసెక్కులు, చాగల్లు రిజర్వాయిర్ నుంచి పెన్నానది ద్వారా 600 క్యూసెక్కులు, వరద నీరు మరో 550 క్యూసెక్కులు చేరుతోందన్నారు. తాగు నీటి అవసరాల దృష్ట్యా మరో 20 క్యూసెక్కుల నీరు వదులుతున్నామన్నారు. గండికోట ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు కాగా ప్రస్తుతం 26.508 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు.

ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న జడ్జి బాబాఫక్రుద్దీన్

జమ్మలమడుగు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రిమాండ్ ఖైదీలు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్.బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం జమ్మలమడుగు సబ్‌జైలును జడ్జి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు ప్రాంగణంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను, జైలులోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జైలులో ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం వివరించారు. ఆరోగ్య విషయాలను అడిగారు. లీగల్ సర్వీస్ హెల్ప్‌లైన్ కోసం అవసరమైనప్పుడు 15100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్లు, న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీల దొంగలు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ నరేష్‌బాబు, ఎస్ఐ రామకృష్ణ

జమ్మలమడుగు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కడప జిల్లాలోని పలు ప్రాంతాలలో బ్యాటరీల చోరీలకు పాల్పడే ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్లు సీఐ నరేష్‌బాబు, ఎస్ఐ రామకృష్ణలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించా. జమ్మలమడుగులోని వాటర్‌ట్యాంకు వీధిలో ఈ నెల 21వ తేదీ ఒక రూములోని 15 బ్యాటరీలను చోరీ చేసినట్లు బాధితుడు కొమ్ము ఓబులేసు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి బ్యాటరీల దొంగలపై నిఘా పెట్టామ న్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం జమ్మలమడుగులోని రంనాథస్వామి కల్యాణ మండపం వద్ద అనుమానాస్పదంగా కనిపించిన బత్తూరి ప్రశాంత్ (జమ్మలమడుగు, దిగువ పట్నం కాలనీ), పత్తూరు జగన్ (ఎస్.ఉప్పలపాడు గ్రామం), అక్కలి పవన్ సాయి (జమ్మలమడుగులోని నేతాజీనగర్)ని అరెస్టు చేసి విచారించగా బ్యాటరీలు చోరీ చేసినట్లు అంగీకరించారన్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.90 వేలు విలువచేసే 15 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే వీళ్ల ముద్దనూరు, పులివెందుల, లక్కిరెడ్డిపల్లె, చెన్నూరు, తాళ్లప్రొద్దుటూరు, తలమంచిపట్నం ప్రాంతాల్లోని టవర్ల వద్ద దాదాపు 94 బ్యాటరీలను చోరీ చేసినట్లు నేరం అంగీకరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది నాగేంద్ర, క్రిష్ణారెడ్డి, శివనాగిరెడ్డిలను డీఎస్పీ వెంకటేశ్వరరావు అభినందించారు.

40 ఎర్రచందనం దుంగలు పట్టివేత

● ముగ్గురు అరెస్టు, కీలక వ్యక్తి పరార్ ● ఎర్రచందనం తరలిస్తే కఠిన చర్యలు - డీఎఫ్ఓ



ఎర్రచందనం దుంగలు, నిందితులను చూపుతున్న కడప డీఎఫ్ఓ వినీత్‌కుమార్

వేంపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె అటవీశాఖ రేంజ్ పరిధిలోని గిడ్డంగివారిపల్లె గ్రామ సమీపంలోని బోళ్లగొంది చెరువు అటవీ ప్రాంతంలో 40 ఎర్రచందనం దుంగలను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. ప్రత్యేక ప్రణాళిక ద్వారా దుంగలతో పాటు ముగ్గురిని అరెస్టు చేశారు. కీలక వ్యక్తి పరారయ్యాడు. మంగళవారం వేంపల్లె అటవీశాఖ రేంజ్ కార్యాలయలో కడప డీఎఫ్ఓ వినీత్‌కుమార్ వివరాలు వెల్లడించారు. బోళ్లగొందిచెరువు ప్రాంతంలో ఎర్రచందనం దుంగలు నరుకుతున్నారన్న సమాచారంతో వేంపల్లె అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారన్నారు. గొరివికనుమ వద్ద దుంగలు నరికి రవాణా చేసేందుకు సిద్ధం చేస్తుండగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. సత్యసాయి జిల్లాలోని తలుపుల మండలానికి చెందిన పలువురు వ్యక్తులు ఈ ఎర్రచందనం చెట్ల నరికి వేతలో పాల్గొన్నారన్నారు. వేములగొందికి చెందిన వి.మల్లికొండ, కాయలపల్లెకు చెందిన వీరాంజనేయులు, చిన్నన్నవారి పల్లెకు చెందిన చెన్నకేశవులను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. కాయలపల్లె గ్రామానికే చెందిన మనోహార్‌నాయుడు అనే వ్యక్తి పరారయ్యాడని, పట్టుబడ్డ దుంగలను స్థానిక అటవీ కార్యాలయానికి తరలించి నిందితులను తిరుపతి కోర్టులో హాజరుపర్చనున్నట్లు డీఎఫ్ఓ ప్రకటించారు. కాగా, ఎర్రచందనం నరికి అక్రమ రవాణా చేస్తే ఎంతటివారైన కఠిన చర్యలు తప్పవని డీఎఫ్ఓ హెచ్చరించారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఈ దాడుల్లో ఎఫ్ఆర్ఓ బాలసుబ్రమణ్యం, డీఆర్ఓ వెంకట సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ రక్షణ.. భవిష్యత్తును కాపాడే బాధ్యత

కడప ఎన్టీఆర్ సర్కిల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అటవీ రక్షణ అనేది ఉద్యోగం మాత్రమే కాదు అది మన భవిష్యత్తును కాపాడే బాధ్యత అని జిల్లా అటవీ అధికారి వినీత్‌కుమార్ పేర్కొన్నారు. ఏపీ అటవీ అకాడమీ నిర్వహిస్తున్న ఫారెస్ట్ ట్రైనింగ్ సెషన్‌ను మంగళవారం నగరవనంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఫారెస్టు ఆఫీసరు తన ఫీల్డ్‌లో నిబద్ధతతో పనిచేస్తేనే ప్రకృతి సమతుల్యం ఇస్తుందన్నారు. జిల్లాలోని అటవీ రకాల గురించి, బయోడైవర్సిటీ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 12వ బ్యాచ్‌కు చెందిన ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు, 13వ బ్యాచ్‌కు చెందిన ఫారెస్టు బీట్ ఆఫీసర్లు, రాజమహేంద్రవరానికి చెందిన ఏసీఎఫ్‌లలతో పాటు జిల్లాలోని రేంజర్లు, డిప్యూటీ రేంజర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమంపై దృష్టి



బద్వేలు హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న డీబీసీడబ్ల్యూఓ

కడప ఎన్టీఆర్ సర్కిల్, అక్టో బరు 28 (ఆంధ్రజ్యోతి): వసతిగృహాల్లోని విద్యార్థుల భద్రతపై జిల్లా అధికారులు దృష్టి సారించారు. మొంథా తుఫాను నేపథ్యంలో అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. కానీ వసతి గృహాల్లోని విద్యార్థులకు వర్షాల వల్ల వారి వసతికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటు న్నారు. సాంఘిక సంక్షేమశాఖ పరిధిలో ఉన్న వసతిగృహాలకు 28 భవనాలు దెబ్బతినడంతో ఇటీవల కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.7.51 కోట్లతో మరమ్మత్తులు చేశా రు. ఈశాఖ పరిధిలోని వసతి గృహాల్లో ఎటువంటి ఇబ్బంది లేదని సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టరు సరస్వతి చెబుతున్నారు. ఇక బీసీ సంక్షేమ వసతి గృహంలో పైకప్పు కారు తుండడంతో విద్యార్థులను సమీపంలోని పాఠశాలకు తరలించినట్లు చెప్పారు. అదే విధంగా కడపలోని ఒక వసతి గృహంలో కూడా ఇదే పరిస్థితి ఉంటే వారిని మరో హాస్టలుకు తరలించినట్లు తెలిపారు. మొంథా తుఫాను తీరం దాటే క్రమంలో వర్షాలు మరింత ఎక్కువయ్యే పరిస్థితి ఉన్నందున జిల్లాలోని వసతి గృహాల విద్యార్థుల సౌకర్యాలపై సంబంధితశాఖల ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



ప్రొద్దుటూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌడూరు గ్రామంలో సునీత (40)అనే మహిళ విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. రూరల్ పోలీసుల వివరాల మేరకు.. మంగళవారం సునీత పశువుల కొట్టంలో ఉండే ఇనుపరాడ్‌ను తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందింది. పశువుల షెడ్డులో ఫ్యాను వైర్ రేకుల కింద వుండే ఇనుప పైపుకు బిగించారు. దీంతో ఫ్యాన్‌కు కనెక్ట్ అయిన సర్వీసువైరు జాయింట్ టేప్ దెబ్బతిని ఐరన్ పైపుకు తగిలడంతో విద్యుత్‌షాక్ తగిలినట్లు పోలీసులు నిర్ధారించారు, ఆమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్‌రెడ్డి తెలిపారు.

ఆర్ఎంపీ క్లినిక్‌లో స్కానింగ్ చేసినట్లు నిర్ధారణ

● నేహా స్కానింగ్ సెంటర్ సీజ్



నేహా స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేస్తున్న వైద్య అధికారులు

ప్రొద్దుటూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీ క్లినిక్‌లకు స్కానింగ్ మిషన్ తీసుకెళ్లి అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారని నిర్ధారణ అయ్యిందని, ఆమేరకు సీఎన్ఆర్ నర్సింగ్‌హోమ్‌లోని నేహా స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గీత, డెమో భారతిలు తెలిపారు. గాంధీరోడ్డులోని సీఎన్ఆర్ నర్సింగ్ హోమ్‌లో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడంపై గతంలో ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో పాటు కొందరు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా మంగళవారం విచారణ చేపట్టామని వారు వెల్లడించారు. స్కానింగ్ మిషన్‌ను కేవలం రిజిష్టర్ సెంటర్‌లో మాత్రమే నిర్వహించాలన్నారు. లింగనిర్ధారణ చేసిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కుమారి, కన్సల్టెంట్ పాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో జీవిత ఖైదు



జీవిత ఖైదు పడిన ముద్దాయి జలాలుద్దీన్

ప్రొద్దుటూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదుతో పాటు రూ.2500 జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు పోక్సోకోర్టు ఇన్‌చార్జి జడ్జి, మూడవ అదనపు కోర్టు జడ్జి ప్రవీణ్ కుమార్ మంగళవారం తీర్పునిచ్చారు. ప్రొద్దుటూరు వన్‌టౌన్ పరిధిలో 16 ఏళ్ల బాలికను మభ్యపెట్టి 2018లో షేక్ జలాలుద్దీన్ అలియాస్ జలాల్(62) అత్యాచారం చేశాడు. దీంతో ఆ బాలిక గర్భవతి అయ్యి బిడ్డను ప్రసవించింది. దీనిపై బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ నారాయణ యాదవ్ కేసు నమోదుచేశారు. అప్పటి డీఎస్పీలు కొల్లి శ్రీనివాసరావు, లోసారి సుధాకర్ విచారణ చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. స్పెషల్ అడిషనల్ పీపీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో సాక్షులను విచారించి సాక్ష్యాధారాలతో నిరూపణ చేయడంతో ముద్దాయికి జడ్జి జీవితఖైదు విధించారు.

సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బంది నిరసన

● వార్డుల్లో ఇబ్బందులు పడిన రోగులు



ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన తెలియజేస్తున్న పారిశుధ్య కార్మికులు

కడప సెవెన్‌రోడ్స్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మంగళవారం శానిటేషన్ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి శానిటేషన్ కాంట్రాక్ట్ కొత్తగా తీసుకున్న వారు గతంలో పనిచేస్తున్న కొంతమంది శానిటేషన్ సూపర్‌వైజర్లను, కార్మికులను విధుల్లోకి రావద్దని చెప్పినట్లు సమాచారం. ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా కేవలం నోటి మాటలుగా చెప్పి విధులకు రాకుండా నూతన శానిటేషన్ యాజమాన్యం చెప్పిందని కార్మికులు వాపోయారు. వీరికి పలు కార్మిక సంఘాలు, రాజకీయపార్టీల నాయకులు మద్దతు ప్రకటించి కార్మికులతో ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన తెలియజేశారు. మొదట కేవలం శానిటేషన్ సూపర్‌వైజర్లు మాత్రమే నిరసన తెలియజేస్తారని సమాచారం ఉంది. అయితే మంగళవారం ఉదయం పారిశుధ్య కార్మికులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే నిరసన తెలియజేయడంతో వార్డుల్లోని రోగులు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. క్లీనింగ్, టాయిలెట్స్ కొన్ని అత్యవసర విషయాల విషయంలో వార్డుల్లోకి పారిశుధ్య కార్మికులు రాకపోవడంతో ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితులలో వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, ఆర్ఎంఓకు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆర్ఎంఓ డాక్టర్ వెంకటేశ్వర్లు హుటాహుటిన నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. ఇలా ముందస్తు అనుమతి లేకుండా నిరసన చేస్తే రోగులు బ్బందులు పడతారని తెలియజేసి వారితో ఆందోళనను విరమింపజేశారు.

ఇన్‌చార్జి రీజినల్ మార్కెటింగ్ జేడీగా సుధాకర్

కలికిరి / కడప, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కడప ఇన్‌చార్జి రీజినల్ మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్‌గా విశాఖపట్నం జేడీ సుధాకర్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం జేడీగా పనిచేస్తున్న సి.రామాంజనేయులు వక్తిగత కారణాలతో అమెరికాకు వెళ్తున్న కారణంగా ఆయనకు ఈ నెల 22 నుంచి డిసెంబరు 22 వరకూ ప్రభుత్వం సెలవు మంజూరు చేసింది. ఈ కారణంగా కడప జేడీగా పూర్తి అదనపు బాధ్యతలతో సుధాకర్‌ను నియమిస్తూ వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.

టెంకాయల వేలం రూ.75లక్షలు

చక్రాయపేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): గండి క్షేత్రంలో టెంకాయలు విక్రయించుకునే హక్కు కోసం మంగళవారం నిర్వహించిన వేలం పాట రూ.75,35,000 పలికింది. వేంపల్లెకు చెందిన కె.నాగరాజు పాట పాడినట్లు ఆలయ సహాయ కమిషనర్ జె.వెంకటసుబ్బయ్య తెలిపారు. 01.11.2025 నుంచి 31.10.2026 వరకు ఈ హక్కు ఉంటుందన్నారు. కార్యక్రమంలో చైర్మన్ కావలి కృష్ణతేజ, మాజీ చైర్మన్ వెంకటస్వామి, దేవస్థానం ప్రధాన అర్చకులు కేసరి, సూపరింటెండెంట్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటు బాధిత కుటుంబానికి పరిహారం

కలికిరి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లా పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామానికి చెందిన రైతు కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం రూ.4 లక్షలు మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మే నెల 17వ తేదీన సద్దుపల్లె గ్రామానికి చెందిన రైతు ఆట్ల శ్రీనివాసరెడ్డి పిడుగుపాటుకు గురై మరణించాడు. బాధిత కుటంబానికి 15 రోజుల్లోనే పరిహారం సొమ్ము మంజూ రయ్యింది. బ్యాంకు ఖాతాకు వెంటనే పరిహారం సొమ్ము జమ చేయాల్సిందిగా జిల్లా కలెక్టరును ఆదేశిస్తూ రెవెన్యూ శాఖ (విపత్తుల నిర్వహణ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అందరూ సిద్ధంగా ఉండాలి

● జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి



గండికోట ప్రాజెక్టులో నీటిమట్టాన్ని పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి, అధికారులు

కొండాపురం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): తుఫానును ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషలాఫీసర్ రాజ్యలక్ష్మి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మొంథా తుఫానుపై మండలంలోని అధికారులతో ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునారావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఏదైనా ఆపద వస్తే ప్రజలకు ఈ కేంద్రాలలో ఆశ్రయం కల్పించాలన్నారు. మండలంలోని లోతట్టు ప్రాంతాలైన పి.అనంతపురం గ్రామానికి ముచ్చుమర్రి ఎలిమెంటరీ స్కూల్, ఏటూరు గ్రామానికి తిమ్మాపురం ఎలిమెంటరీ స్కూల్, రేగడిపల్లె గ్రామానికి తాళ్లప్రొద్దుటూరు జడ్పీహైస్కూల్, సుగుమంచిపల్లె గ్రామానికి దత్తాపురం జడ్పీహైస్కూల్ వద్ద పునారావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఒక్కో పునరావాస కేంద్రానికి అధికారులను కేటాయించారు. అనంతరం గండికోట ప్రాజెక్టును సందర్శించి నీటిమట్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగప్రసాద్, తహసీల్దార్ గురప్ప, సీఐ రాజా, ఈఈ ఉమామహేశ్వర్లు ,కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు ఎస్సైలు ప్రతాప్‌రెడ్డి, శివనాగిరెడ్డి మండలంలోని అధికారులు పాల్గొన్నారు.

‘మొంథా’ ముప్పును తప్పించుకుందాం

ఒంటిమిట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : తుఫాను నష్టాన్ని తప్పించుకునేందుకు మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో జాన్ ఇర్విన్ పేర్కొన్నారు. అలాగే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. మంగళవారం మండంలోని ముంపు ప్రాంతమైన పెన్నపేరూరును ఆయన పరిశీలించారు. అంతకుముందుగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శాంతమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమశిల బ్యాక్‌వాటర్ ఆ గ్రామానికి ఆనుకుని ఉన్నాయని, నీటిమట్టం పెరిగితే గ్రామాల్లోకి నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. కావున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

సిద్దవటం: తుఫాను వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో జాన్ ఇర్విన్ హెచ్చరించారు. మండల కేంద్రమైన సిద్దవటం, పెన్నానదిలో నీటిమట్టాన్ని హైలెవల్ వంతెనపై నుంచి మంగళవారం ఆయన పరిశీలించారు.

చెయ్యేరులో పెరిగిన నీటి ప్రవాహం

నందలూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : పింఛా డ్యాం నిండడంతో ఆ నీటిని దిగువకు వదిలిన నేపథ్యంలో చెయ్యేరులో నీటి ప్రవాహం పెరిగింది. దీంతో ఆ నీటిని చెరువులకు మళ్లించారు. కాలువల ద్వారా నీరు మళ్లించడంతో మండల కేంద్రంలోని కన్యకచెరువు నిండి అలుగు పారింది.

వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు

రైల్వేకోడూరు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): వరద ప్రాంతాల్లో మంగళవారం రైల్వేకోడూరు తహసీల్దార్ కోనేటి అమర్‌నాథ్, ఎంపీడీవో నాగిరెడ్డి, పంచాయతీ ఈవో వరప్రసాద్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌రాజు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులకు గౌరీశంకర్, నారాయణ, హెచ్‌ఎంఎం పాఠశాలల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నదీపరివాహక ప్రాంతాల్లో చిన్న ఇబ్బంది ఏర్పడినా వెంటనే సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామన్నారు. వరద నీటి ఉధృతి పెరిగితే నదితీరప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తామన్నారు. గంగెద్దులమిట్ట గిరిజన కాలనీకి సమీపంలో ఉన్న గుంజననది నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో మందులు కూడా సిద్ధంగా ఉంచారన్నారు. అలాగే టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ పఠాన్ మౌలా, కూటమి నాయకులు షేక్ మస్తాన్, షేక్ షాను, చెంగమ్మ, లక్ష్మీనారాయణ, షేక్ ఈలూ, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణవర్మ, పార్టీ మండల అధ్యక్షుడు సాయం శ్రీధర్, రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు వరద ప్రాంతాల్లో పర్యటించారు.

నిండుతున్న చెరువులు

రాజంపేట టౌన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి):రాజంపేటలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల క్రిష్ణమ్మచెరువు, మన్నూరు, ఊటుకూరు, హస్తవరం చెరువులకు నీరు చేరుతోంది. పుల్లంగేరు ప్రవహిస్తుండడంతో ఆ నీరంతా పోలిచెరువుకు చేరుతోంది. చెయ్యేరు నది ప్రవాహం వల్ల ఊటుకూరు, హస్తవరం, మన్నూరు చెరువులకు నీరు చేరుతోంది. మంగళవారం రాత్రి భారీ వర్షాలు కురిస్తే చెరువులకు పెద్ద ఎత్తున నీరు చేరే అవకాశం ఉంది. వర్షం వల్ల వరి పంట నేలకొరిగింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామాపురం, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): తుఫాన్ ప్రభావంతో మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ వర్షం వస్తున్న సమయంలో కరెంటు స్థంభాలను తాకరాదని, చెట్ల కింద నిలబడరాదని, పిల్లలను బయటికి పంపరాదని, అనవసరంగా బయటికి రాకూడదన్నారు.



నందలూరు వద్ద చెయ్యేటిలో వరద నీటి ప్రవాహం

ముఖ్యమైన పని ఉంటేనే బయటికి రండి

చిన్నమండెం, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు ముఖ్యమైన పని ఉంటేనే బయటికి రావాలని ఎంపీడీవో సురేశ్‌బాబు సూచించారు. మంగళవారం మాండవ్యనది, వాగులు, వంకలను ఆయన పరిశీలించారు. అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

తుఫాను ప్రమాదాన్ని తప్పించుకుందాం

రాయచోటిటౌన్, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): తుఫాన్ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాయచోటి తహసీల్దార్ నరసింహకుమార్ సూచించారు. మంగళవారం ఆయన కాటిమాయకుంట గ్రామం గుంటిమడుగును పరిశీలించారు. అక్కడి పునరావాస కేంద్రాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి బాధితులకు అవసరమైనవన్నీ సిద్ధం చేయించారు.

అత్యవసర పరిస్థితిల్లోనే బయటకు రావాలి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను చాలా తీవ్రంగా ఉందని, ప్రజలు అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ఎవరూ బయటకు రాకూడదని డీఎల్‌వో లక్ష్మీపతి పేర్కొన్నారు. మంగళవారం మద్దిరేవుల, పందిళ్లపల్లె, కుర్నూతల, తాటిమాకులపల్లి, దప్పేపల్లె, కోనంపేట, కాకుళారం గ్రామాల్లో పర్యటించారు. ఇబ్బంది ఏర్పడితే ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలకు సమాచారం ఇవ్వాలన్నారు.

పింఛా ప్రాజెక్టు పరిశీలన

సుండుపల్లె, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): మండలంలోని పింఛా ప్రాజెక్టును మంగళవారం పరిశీలించినట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పాకాల చెంగల్ రాయుడు తెలిపారు. పింఛా ప్రాజెక్టు నిండటం, తుఫాను తీవ్రంగా ఉన్నందున ప్రాజెక్టును పరిశీలించామన్నారు. ప్రాజెక్టు నీటి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిం చాలన్నారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నాగేంద్రనాయక్, ప్రాజెక్టు ఆపరేటర్ దొరవేలు పాల్గొన్నారు.

గుండాలేరు పరిశీలన

ఓబులవారిపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : బాలిరెడ్డిపల్లె, వై.కోట మధ్యలో ఉన్న గుండాలేరు వాగును అలాగే కొర్లకుంట చెరువును తహసీల్దారు యామిని, ఎస్‌ఐ మహేష్‌లు పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చిట్వేలిలో ఎడతెరపిలేని వర్షం

చిట్వేలి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫానుతో మండలంలో ఎడతెరపిలేకుండా వర్షం కురుస్తోంది.రెండు రోజుల్లో 46.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఎల్లమరాజుచెరువు నిండింది. కాగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తహసీల్దారు స్పందనారెడ్డి, మండల విద్యాశాఖాధికారి ఖాజా మొహిద్దీన్, ఈశ్వరయ్య మంగళవారం పరిశీలించారు.

పోలీసులు అప్రమత్తం

పెనగలూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : తుఫాను నేపథ్యంలో ఎస్‌ఐ బి.రవిప్రకాష్‌రెడ్డి బృందం అప్రమత్తమైంది. నదులు, చెరువులు, కాలువలు, వంకల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారు. పొలాలకు వెళ్లినప్పుడు ఎంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని కాకర్లవారిపల్లె వెటర్నరి డాక్టర్ యు.సురేష్‌బాబు సూచించారు.

జాగ్రత్తగా ఉండాలి : ఎస్‌ఐ

సిద్దవటం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాను నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌ఐ మహమ్మద్‌రఫి అన్నారు. మంగళవారం వంతాటిపల్లె, జ్యోతి, గొల్లపల్లె. పి.కొత్తపల్లె తదితర గ్రామాల్లో ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చారు.

పంటలు వర్షార్పణం

సిద్దవటం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింగంపల్లె, మంగళవారిపల్లె, కడపాయపల్లె గ్రామాల్లో వరి, మినుము, అరటిపంటలు వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతు పాలకొండయ్య మాట్లాడుతూ తుఫాను వల్ల భారీ వర్షాలు, ఈదురుగాలులు కురిసి పంటలు నీటిపాలయ్యాయన్నారు. అప్పులు చేసి సాగు చేశామని, ఎక్కువగా కౌలు రైతులు వరి సాగు చేసి నష్టపోయారని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

అరటి రైతులు జాగ్రత్తలు పాటించాలి

రాజంపేట టౌన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : తుఫాను నేపథ్యంలో అరటి రైతులు జాగ్రత్తలు పాటించాలని ఉద్యానవనశాఖ అధికారి జి.సునీల్ పేర్కొన్నారు. మంగళవారం మిట్టమీదపల్లె, ఆకేపాడు ప్రాంతాల్లో పంట పొలాలను పరిశీలించారు. వర్షపు నీరు ఎక్కువగా పొలాల్లో నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గాలులకు తట్టుకునేలా చెట్లకు కర్రలను ఆసరాగా ఉంచాలన్నారు.



పెన్నపేరూరు గ్రామస్థులతో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శాంతమ్మ



రాజంపేట మండలం పోలిచెరువుకు చేరుతున్న వరదనీరు



రైల్వేకోడూరు సమీపంలో ఉన్నగుంజనేరును పరిశీలిస్తున్న అధికారులు



రైల్వేకోడూరు: వరద ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కూటమి నాయకులు



పింఛా ప్రాజెక్టును పరిశీలిస్తున్నడిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పాకాల చెంగల్ రాయుడు

చెయ్యేరును పరిశీలించిన చమర్తి

రాజంపేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను నేపథ్యంలో చెయ్యేరు నదిలో నీటి ఉధృతిని రాజంపేట టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రాత్రికి నీటి ఉధృతి పెరిగే అవకాశం ఉందని, కావున నదిలోకి ఎవరూ వెళ్లరాదని సూచించారు. అనంతరం మందపల్లె పెద్దచెరువును పరిశీలించారు. అలాగే పులపత్తూరు సమీపంలో చెయ్యేరునదిని పరిశీలించి తగు జాగ్రత్తలు తెలియజేశారు.



చెయ్యేరు నది నీటి ఉధృతిని పరిశీలిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు

గంగమ్మకు పూజలు



కస్తూరిరాజుగారిపల్లె చెరువు వద్ద పూజలు చేస్తున్న రెడ్డెయ్య యాదవ్

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): కస్తూరిరాజుగారిపల్లె, కుర్నూతల, పందిళ్లపల్లె చెరువులకు మంగళవారం ఏపీ ఫారెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డయ్యయాదవ్ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో లక్కిరెడ్డిపల్లె మండలానికి వెలిగల్లు ప్రాజెక్టు నీరు విడుదల చేశారన్నారు. దీనికి తోడు తుఫాను వల్ల చెరువులు, కుంటలు నిండాయన్నారు. రైతులు రబీ సీజన్‌లో పంటలు సాగు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్, బడుగు వాసుదేవుడు, టీడీపీ మండల మైనార్టీ యువనాయకుడు ఆరీఫ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమణ



రాంటపేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజంపేటకు చెందిన పీవీ రమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ తెలిపారు. అలాగే రాజంపేటకు చెందిన డి.లక్ష్మీదేవి, జిల్లా కోశాధికారిగా, జిల్లా సహాయ కార్యద్శిగా ఎంవీ రమణ, సభ్యులుగా గంగ య్య, ఏడుకొండలు, ప్రసాద్, రెడ్డయ్యలను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

రాయచోటి(కలెక్టరేట్), అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం రద్దు చేసిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. మంత్రి నారా లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాన్ హామీలను నెరవేర్చాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 15 నెలల పైబడినా సంక్షేమ బోర్డును పునరుద్ధరించలేదన్నారు. పెడింగ్‌లో ఉన్న 46 వేల క్లెయ్మ్స్ రిలీజ్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడారు. ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర, కార్యదర్శి సలీంబాషా, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పశుపోషకులకు అందుబాటులో ఉండాలి

రాయచోటి(నేతాజీ సర్కిల్), అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): తుఫాన్ పరిస్థితుల కారణంగా పశు, వైద్య సిబ్బంది, పశుపోషకులకు అందుబాటులో ఉండాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై తెలిపారు. మంగళవారం సంబేపల్లె మండలం మోటకట్ల పశువైద్యశాలను సందర్శించారు. అన్ని రికార్డులను తనిఖీ చేట్టారు. అనంతరం గురిగింజకుంట గ్రామం ఎర్రకాల్వవాండ్లపల్లెలో పర్యటించారు. తుఫాను నేపథ్యంలో పశువైద్య సిబ్బంది అందరూ పశుపోషకులకు అందుబాటులో ఉండాలని, గొర్రెలు, మేకల పెంపకదారులను అప్రమత్తంగా ఉండేటట్లు చూడాలన్నారు.

ఉద్యాన పంటలపై అవగాహన

రామాపురం, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లగుట్టపల్లె, సుద్దమళ్ల గ్రామాల్లో ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు ఉద్యానశాఖ అధికారి సింధూరి వివరించారు. టమోటా, వంగలలో అధిక వర్షాల వలన మొక్క ఎదుగుదల తగ్గుతుందన్నారు. పూతరాలడం, ఎండు తెగులు, బ్యాక్టీరియా మచ్చ తెగులు, కాయకుళ్లు ఆశించే ప్రమాదం ఉంది. దీని నివారణకుపొలంలో నిలిచిన నీటిని త్వరగా బయటకు పంపాలన్నారు. వర్షాలు ఆగిన వెంటనే మూడు పంతొమ్మిదులు లేదా 13045 లేదా యూరియా వంటి పోషకాలను పిచికారీ చేసుకోవాలన్నారు.

తెగేందుకు సిద్ధంగా తొగటమాని చెరువు



ప్రమాదకర స్థితిలో ఉన్న చెరువు కట్ట

రాయచోటి(నేతాజీ సర్కిల్), అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): తెగిపోవడానికి సిద్ధంగా ఉన్న తొగటమానిచెరువుకు అధికారులు మంగళవారం మరమ్మతులు చేపట్టారు. సంబేపల్లె మండలం రెడ్డివారిపల్లె గ్రామం సీఎం కొత్తపల్లి సమీపంలో తొగటమాని చెరువు నిండి గండి పడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్థానికులు తె లియజేయడంతో వెంటనే తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, ఇరిగేషన్ జేఈ నాయక్‌తో కలిసి పరిశీలించారు. ముందస్తుగా భద్రతా చర్యలు చేపట్టారు. వీఆర్‌వో విజయబాబు, వీఆర్‌ఏ హైదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

‘అన్నమాచార్య’ కు అంతర్జాతీయ గౌరవం

రాజంపేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట మండలంలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఈసీఈ విద్యార్థులకు అంతర్జాంతీయ గౌరవం దక్కింది. ఈనెల 19, 20 తేదీల్లో పంజాబ్ రాష్ట్రంలోని మొహాలిలో ఉన్న చండీగర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాజంపేట అన్నమాచార్య విద్యాలయ ఈసీఈ విభాగం విద్యార్థులు ఎన్.హేమలత, డి.అమితాబి, బి.భానుప్రకాష్‌రెడ్డి, రామాంజనేయులు పాల్గొని విజయం సాధించారు. అందుకు వారికి ఉత్తమ అవార్డును అందజేశారు. వీరిని అన్నమాచార్య విద్యాలయ వైస్ చాన్సలర్ సాయిబాబారెడ్డి ప్రశంసించారు.

రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలి: కాంగ్రెస్

రాంటపేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పడాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూల భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ హయాంలో అభివృద్ధి జరగలేదన్నారు. సూపర్ సిక్స్ అమలు చేయాలన్నారు.

తుఫాన్ ప్రభావంతో చిరుజల్లులు

రాయచోటి(నేతాజీ సర్కిల్), అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): తుఫాను ప్రభావంతో రాయచోటి నియోవర్గ వ్యాప్తంగా మంగళవారం చిరుజల్లులు కురిశాయి. ఒక మోస్తారు వర్షాలు మాత్రమే కురిశాయి. రాయచోటి 10.6, సంబేపల్లె 4.8, గాలివీడు 4.6, చిన్నమండెం 4.8, లక్కిరెడ్డిపల్లె 15, రామాపురం 13.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తుఫాన్ ప్రభావం వల్ల ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తలేదు. చెరువులు, కుంటల్లోకి నీరు చేరుతోంది. తుఫాను తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఎడతెరిపి వర్షాలతో పశుపోషకులు మేత కోసం ఇబ్బందులు తలెత్తాయి.

మృతదేహానికి నివాళి

రాయచోటిటౌన్,అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంబేపల్లె మండలం గురిగింజకుంట గ్రామం దిన్నెపల్లెకు చెందిన గువ్వల రవి మృతదేహం వద్ద మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ నివాళులర్పించారు. రవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



ప్రజల సమస్యలు వింటున్న మంత్రి మండిపల్లి

రాయచోటిటౌన్, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగుతోందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి మండిపల్లి రాయచోటి పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మంత్రి మండిపల్లి సమస్యలు, అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భూ వివాదాలకు, సమస్యలు శాశ్వత పరిష్కారం చూపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన పలువురు తమ సమస్యలను వివరించగా వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు శాలువాలు, పూలమాలలతో మంత్రిని ఘనంగా సన్మానించారు.

మండల సమగ్రాభివృద్ధికి సహకరిద్దాం: ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

ఓబులవారిపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల సమగ్రాభివృద్ధికి సహకరిద్దాం అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ చీరల నాగమ్మ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఎంపీడీవో విజయరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండల సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా వైద్యశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్‌శాఖల అధికారులు వారి అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ పైర్లకు యూరియాను తక్కువగా వినియోగించాలన్నారు. ఐసీడీఎస్, చిల్డ్రన్ వెల్ఫేర్ శాఖలకు సంబంధించిన ప్రగతిని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వివరించారు.

ఎమ్మెల్యే స్పందిస్తూ సొంత బిల్డింగ్‌లు లేనివాటిని ప్రభుత్వం ద్వారా నిర్మించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి సుమారు రూ.4 కోట్లకు పనులు జరిగాయన్నారు. 25 పశువుల షెడ్లు నిర్మాణాలు జరిగాయని, మరో 25 నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మెప్మా ప్రగతిని ఏపీఎం మల్లికార్జునరాజు తెలిపారు. రెవెన్యూ సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని తహసీల్దారు యామిని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీధర్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమాల్లో భాగంగా హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. కాగా వై.కోట సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య వేదికపై ఉన్న అధికారులు, నాయకులను సన్మానించారు.

ఇసుక ట్రాక్టర్‌ను అధిగమించబోయి ఆర్టీసీ బస్సుల ఢీ

● ఆరుగురికి తీవ్ర గాయాలు.. 18 మందికి స్వల్ప గాయాలు



తీవ్రంగా గాయపడిన నాగమణి - అఫీజ్‌ఖాన్ - గాయపడిన రమణ - గాయపడిన శ్రీధర్



ప్రమాదంలో దెబ్బతిన్న బస్సులు

పుంగనూరు, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): పుంగనూరు సమీపంలోని గూడూరుపల్లె వద్ద మంగళవారం ఇసుక ట్రాక్టర్‌ను అధి గమించబోయి రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి.పోలీసుల కథ నం మేరకు... పలమనేరు డిపోకు చెందిన బస్సు పెద్దపంజాణి వైపు వెళుతున్న ఇసుక ట్రాక్టర్‌ను అధిగమించబోయి ఎదు రుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొంది. పెద్దపంజాణి మండలం దాసార్ల పల్లెకు చెందిన డ్రైవర్ శ్రీధర్ (28), కదిరికి చెందిన అఫీజ్‌ఖాన్ (60), పుంగ నూరుకు చెందిన నాగమణి(55), రామసముద్రం మండలం కేసీపల్లెకు చెందిన రమణ(37), పలమనేరుకు చెందిన శివప్రసాద్(42), ఎర్రగుట్లప ల్లెకు చెందిన పి. వెంకటరమణ తీవ్రంగా గాయపడ్డారు. అలాగే ట్రాక్టర్ డ్రైవర్ రాంపల్లె నారాయణస్వామి (36) తోపాటు బస్సుల్లోని పుంగనూరు ఏఎస్‌ఐ అశ్వర్థనారాయణ, లక్ష్మీదేవి, డ్రైవర్ మస్తాన్, శ్రీవిద్య, పవిత్ర, ఎల్లప్ప, చరణ్, అభిలాష్, నిఖిల్, అశోక్ ,అరుణ,అమర నాథరెడ్డి, ఎన్.శివప్ప, నాగమణి, శ్రీనివాసు లు, హేమలత, జియాన్, వసంతమ్మ గాయపడ్డారు. పోలీసులు 108 వాహనాల్లో క్షతగాత్రులను పుంగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆర్డీవో భవాని, పుంగనూరు తహసీల్దార్ రాము, ఎంపీఐ సుప్రియ, సీఐ సుబ్బరాయుడు, ఎస్‌ఐలు హరిప్రసాద్, కేవీ.రమణ, పుంగనూరు, పలమనేరు ఆర్టీసీ డిపో మేనేజర్లు దినేశ్, అల్తాఫ్ గాయపడిన వారిని పరామ ర్శించారు. టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి సూచనతో క్షతగాత్రులకు ఆస్పత్రిలో టీడీపీ నేతలు ఆర్థిక సహాయం అందజేశారు.

పుంగనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శమిపతి, మండల టీడీపీ అధ్యక్షుడు మాధవరెడ్డి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీకాంత్, సీవీరెడ్డి, పోలీసు గిరి, అంజుమాన్ కమిటీ కార్యదర్శి ఇబ్రహీం క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందజేశారు.కూటమి పార్టీల నాయకులు కోలాట వెంకటరమణ, గంగాధర్, చైతన్యరాయల్, నరేశ్‌రాయల్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి భారీ వర్ష సూచన

తిరుపతి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి):తిరుపతి జిల్లాకు మొంథా తుఫాను ముప్పు తప్పింది. అయితే దాని ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరోవైపు సోమవారం రాత్రి నుంచీ మంగళవారం సాయంత్రం వరకూ ఆగకుండా వర్షాలు కురుస్తున్నాయి. తేలిక పాటి వర్షాలు కావడంతో జిల్లాలో పెద్దగా ఆస్తి, పంట నష్టాలు సంభవించలేదు. ఏర్పేడు, పెళ్ళకూరు మండలాల్లో పూరి గుడిసెలు కూలిపోగా రేణిగుంట ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో విద్యుత్ స్థంభాలు నేలకొరిగాయి. తిరుపతి, శ్రీకాళహస్తి, ఏర్పేడు తదితర చోట్ల పల్లపు ప్రాంతాలు జలమయం కాగా ఇళ్ళలోకి వర్షపు నీరు ప్రవేశించింది. లోతట్టు ప్రాంతాలకు చెందిన గిరిజన కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. చెరువులు, రిజర్వాయర్లలోకి నీరు చేరుతోంది. కాగా వరద నీటి ప్రవాహాలు కాజ్‌వేల పైకి రావడం, వర్షాలకు రోడ్లు దెబ్బ తినడం వంటి కారణాలతో జిల్లావ్యాప్తంగా పలు మార్గాల్లో 19 ఆర్టీసీ సర్వీసులు రద్దయ్యాయి. తిరుపతి-విశాఖ నడుమ తిరిగే రెండు రైళ్ళు సైతం రద్దయ్యాయి.

కాళంగి జలాశయ గేట్లు మూసివేత

తిరుపతి/కేవీబీపురం/రేణిగుంట, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): కేవీబీపురం మండలంలోని కాళంగి జలాశయం లోతు 224 అడుగులు. మంగళవారానికి 217 అడుగుల నీటి మట్టం ఉంది. దీంతో గేట్లను మూసేశారు. ఒకవేళ మంగళవారం రాత్రికి నీటి మట్టం పెరిగితే 1, 2 గేట్లు ఎత్తే అవకాశం ఉంది. రేణిగుంట మండలంలోని మల్లిమడుగు డ్యాంలో మంగళవారం ఉదయం 8 గంటలకు 800 క్యూసెక్కుల నీళ్లు చేరుతోంది. దీంతో గేట్లను ఒక అడుగు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు వదులుతున్నారు.వాకాడు మండలం స్వర్ణముఖి బ్యారేజీలోకి 3500 క్యూసెక్కుల నీరు వస్తుండగా 7 గేట్లు ఎత్తివేశారు. పిచ్చాటూరు మండలం అరణియార్ రిజర్వాయరులో 31 అడుగులకుగాను 28.7 అడుగులకు నీటి మట్టం చేరింది. 450 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌లోకి చేరుతుండగా రెండు గేట్లు ఎత్తివేసి 400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.చంద్రగిరి మండలం కళ్యాణి డ్యామ్‌లో 867 అడుగుల వరకూ నీటి మట్టం పెరిగింది.



టీటీడీ బోర్డు సమావేశంలో చైర్మన్ బీఆర్‌నాయుడు, ఈవో సింఘాల్, సభ్యులు

రూ.25 కోట్లతో కాణిపాకంలో

టీటీడీ వసతి సముదాయం

దేవస్థానాల ఆస్పత్రులకు డైరెక్టర్‌గా డాక్టర్ జగదీష్

వెల్లడించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కాణిపాకంలోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద యాత్రికుల వసతి సముదాయం, ఏసీ, నాన్ ఏసీ కల్యాణమండపాల నిర్మాణం కోసం రూ.25 కోట్లు కేటాయించినట్టు టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. నిధులు టీటీడీ కేటాయించినప్పటికీ నిర్మాణ, నిర్వాహణ బాధ్యతలు కాణిపాకం ట్రస్టు బోర్డువే అన్నారు.అక్కడి స్థానిక ప్రజాప్రతినిధి ప్రతిపాదన మేరకు ఈ ప్రాజెక్టును తమ బోర్డు ఆమోదించిందన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ అనుమతి కోరుతామన్నారు.తిరుమలలోని అన్నమయ్య భవనంలో మంగళవారం దాదాపు ఏడు గంటల పాటు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సభ్యులతో కలిసి బీఆర్ నాయుడు మీడియాకు బోర్డు నిర్ణయాలు వెల్లడించారు.స్విమ్స్ పరిధిలో ఉన్న కొన్ని మెడికల్ షాప్‌లు నకిలీ మందులు విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు రావడంతో స్విమ్స్ ఆధ్వర్యంలోనే మెడికల్ షాప్‌ను నిర్వహిస్తే బాగుంటుందని నిర్ణయించామన్నారు. శ్రీవాణి ట్రస్టు దాతలు టికెట్లు తీసుకునేందుకు తిరుమలలో ఇబ్బందులు పడుతున్న అంశంపై కూడా చర్చించామని రానున్న పదిరోజుల్లో ఈ అంశంపై ఓ నిర్ణయం వెల్లడిస్తామన్నారు. టీటీడీలోకి కాంట్రాక్ట్ లెక్చరర్లు, డ్రైవర్ల క్రమబద్ధీకరణ విషయంలో కూడా తాజాగా మరో తీర్మానం చేశామన్నారు.

గతంలో బోర్డు తీర్మానం చేసినప్పటికీ సరైన పద్ధతిలో లేకపోవడంతో తాజాగా మరోసారి పక్కాగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు.టీటీడీ పరిధిలోని ఆస్పత్రులకు డాక్టర్ జగదీష్ డైరెక్టర్‌గా ఉంటారని ఓ ప్రశ్నకు బదులుగా చెప్పారు. దీనిపై సీఎంవో నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇక, ఏఐ ద్వారా శ్రీవారి దర్శనాల అమలుపై ఇప్పటికే ఓ టెక్నాలజీని వినియోగిస్తున్నామని, మరికొన్ని టెక్నాలజీల వినియోగంపై కమిటీని నియమించామన్నారు. ఇటీవల శ్రీవారి బ్రహ్మోత్సవాలు అద్భుతంగా జరిగాయని బీఆర్ నాయుడు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం, పోలీసు, టీటీడీ అధికారులు, ఉద్యోగులు, బోర్డు సభ్యులు, మీడియా, సేవకులందరికి పేరుపేరునా ధన్యవా దాలు తెలియజేస్తున్నానన్నారు. బ్రహ్మోత్సవాల్లో పనిచేసిన టీటీడీ శాశ్వత ఉద్యోగులకు రూ.15,400, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.7,535 చొప్పున బ్రహ్మోత్సవ బహుమానం అందించాలని నిర్ణయించామన్నారు. తిరుమల, తిరుపతికి చెందిన సిబ్బందికి అదనంగా రూ.10 శాతం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట : మంత్రి మండిపల్లి

రాయచోటిటౌన్, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగుతోందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి మండిపల్లి రాయచోటి పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మంత్రి మండిపల్లి సమస్యలు, అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భూ వివాదాలకు, సమస్యలు శాశ్వత పరిష్కారం చూపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన పలువురు తమ సమస్యలను వివరించగా వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు శాలువాలు, పూలమాలలతో మంత్రిని ఘనంగా సన్మానించారు.

బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో

20 ఏళ్ల జైలు, జరిమానా

పుంగనూరు రూరల్/పూతలపట్టు, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి): ఓ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన పుంగనూరు మండలం ఉలవలదిన్నె యువకుడికి 20ఏళ్ల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ చిత్తూరు ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎం.శంకర్‌రావు మంగళవారం తీర్పు ఇచ్చారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోహనకుమారి,సీఐ సుబ్బరాయుడు కథనం మేరకు.... పుంగనూరు మండలంలోని ఓ బాలిక (13) పుంగనూరులో చదువుకుం టుండగా భీమగానిపల్లె పంచాయతీ ఉలవలదిన్నెకు చెందిన పూజారి కల్యాణ్(28) పరిచయం పెంచుకున్నాడు. 2019 ఏప్రిల్ 18వ తేది పెళ్లి చేసుకుంటానని నమ్మించి పాఠశాల నుంచి మంగళంకాలనీ సమీపంలో నల్లరాళ్లగంగమ్మ గుడి సమీపంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు.తరువాత బెంగళూరు తీసుకెళ్లి అద్దె ఇంటిలో ఉంచాడు.మూడురోజుల తరువాత బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్‌ఐ అరుణ్ కుమార్‌రెడ్డి కేసు నమోదు చేశారు. 23వతేది బెంగళూరు నుంచి వారిని తీసుకొచ్చి 24వ తేదిన కల్యాణ్‌ను రిమాండ్‌కు తరలించారు.ఈ కేసు పూర్వాపరాలు విచారించిన న్యాయమూర్తి శంకర్‌రావు నిందితుడు కల్యాణ్‌కు 20ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 5వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.బాధితురాలికి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలన్నారు.ముద్దాయికి శిక్ష పడడానికి కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ బాలకృష్ణ, కోర్టు మానిటరింగ్ సెల్ ఇంచార్జి చంద్రశేఖర్, పుంగనూరు సీఐ సుబ్బరాయుడును ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.



కల్యాణ్

జనజీవనం అస్తవ్యస్తం



పాతబస్టాండు వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

● రోడ్లన్నీ జలమయం ● దెబ్బతింటున్న అరటి తోటలు ● ఆశిస్తున్న తెగుళ్లు ● ఆగిన కోతలు ● తోటల్లోనే మాగుతున్న కాయలు ● ఆందోళనలో రైతులు

రైల్వేకోడూరు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైల్వేకోడూరు పట్టణ వీధులన్నీ జలమయమయ్యాయి. పాదచారులు ఇబ్బందులు పడ్డారు. దుకాణాల్లోకి నీరు చేరడంలో వ్యాపారులు పలు ఇక్కట్లు పడ్డారు. గుంజనేరు, ముష్టేరు, మేకగుంతేరు, గుండాలేర్లు ప్రవహిస్తున్నాయి. ఇతర జిల్లాల నుంచి వలస వచ్చిన వ్యవసాయ కూలీలు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో పేదల ఇళ్ల గోడలు నానిపోతున్నాయి. ముంథా తుఫాన్ పెద్దగా ప్రభావం చూపకున్నా కూలీలు మాత్రం తిండికి ఇబ్బంది పడ్డారు. అరటి తోటల్లో కాయల కోత సాగలేదు. ధరలు పూరిగా పడిపోయిన ఈ పరిస్థితుల్లో వర్షం కోతలకు ఆటంకంగా మారింది. చెట్లపైనే అరటి కాయ లు మాగిపోతుండగా, వివిధ రకాల తెగుళ్ల సైతం వ్యాపిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. దీంతో లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని పలువురు రైతులు అంటున్నారు. తమలపాకు తోటల్లోకి నీరు చేరడంతో కోతలు నిలిచిపోయాయి. దీంతో తోటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



వర్షం ధాటికి కూలిపోయిన అరటి గెలలు



చెట్లపైనే మాగుతున్న అరటికాయలు

వర్షాలు తగ్గిన తరువాత నష్టం అంచనా..

● జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివనారాయణ

పీలేరు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను వర్షాలు తగుముఖం పట్టిన వెంటనే చేపడతామని జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి (డీఏఓ) శివనారాయణ తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పీలేరు మండలం బోడుమల్లువారిపల్లె పంచాయతీ గాండ్లపల్లె వద్ద శంకరయ్య అనే రైతు సాగు చేసిన వరి పైరును మంగళవారం ఆయన పరిశీలించారు. మొంథా తుఫాను కారణంగా జిల్లావ్యాప్తంగా దెబ్బతిన్న పంట వివరాలను రోజూ సేక రిస్తున్నామని, పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి నివేదించేందుకు వర్షం ఆటంకం కల్పిస్తోందన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత పంట నష్టం వివరాలను సేకరిస్తా మన్నారు. రైతులు తమ పంటల వివరాలను తప్పనిసరిగా ఈ-పంట యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ-పంట యాప్‌లో నమోదు చేసుకున్న వారికే నష్ట పరిహారం వచ్చే వీలుంటుందన్నారు. వరి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి పంటను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. వరి గింజ రంగు మారకుండా, పొడ తెగులు ఆశించకుండా ఉండేందుకు ఎకరా పొలానికి 400 మిల్లీలీటర్ల హెక్సాకొనజోల్ 5 ఎస్.సి. లేదా 200 మిల్లీలీటర్ల ప్రొపికొనజోల్-25 ఈసీ పిచికారీ చేయాలన్నారు. వరి పంట పడిపోతే నిలబెట్టి కట్టాలన్నారు. కోసిన వరి పైరుపై 5 శాతం ఉప్పు ద్రావణం, (లీటరు నీటికి 50 గ్రాముల కల్లు ఉప్పు కలిపి) పిచికారీ చేయాలన్నారు. పొలంలో కాల్వలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీరు బయటికి వెళ్లిపోయేలా చూడాలన్నారు. ఈ నెల 30వ తేదీలోపు ఈ-పంటలో నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీలేరు ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, ఏడీ రమణరావు, ఏఓలు రమాదేవి, కరుణాకర్ రెడ్డి, ఏఈవోలు నజీర్, అల్తాఫ్, హెచ్‌వో సుకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కలికిరి: వరి పైరును పరిశీలిస్తున్న డీఏఓ శివనారాయణ తదితరులు

కలికిరి: మండలంలోని గుండ్లూరు, ఈతమాను వడ్డెపల్లె పరిసరాల్లోని వరి పొలాలను జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ పరిశీలించారు. చెరువుల కింద సాగు చేసిన వరి పొలాలు పూర్తిగా నీట మునిగినట్టు గుర్తించామన్నారు. ఎంపీఓలు హేమలత, నవంత్ బాబు, ఏఈఓ ఇంద్ర, ఆత్మ బీటీఎం అమృత్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ సహాయకులు ప్రమీళ, నాగేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు



నిందితులను చూపుతున్న డీఎస్పీ మహేంద్ర

మదనపల్లె అర్బన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు మదనపల్లె డీఎస్పీ మహేంద్ర తెలిపారు. మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. పెద్దమండ్యం మండలం, బండ్రేవు పంచాయతీ, కొత్తపల్లెకు చెందిన మూడే మణికంఠ నాయక్ (19) ,మదనపల్లె మండలం, పోతబోలు గ్రామం, కురవపల్లెకు చెందిన మలకుంట్ల గోవిందు (67) సోమవారం మధ్యాహ్నం కురబలకోట రైల్వేబ్రిడ్జి సమీపంలోని నాగులరాళ్ల వద్ద గంజాయి విక్రయిస్తుండగా ముదివేడు ఎస్‌ఐ దిలీప్‌కుమార్ అదుపులోకి తీసుకుని, రెండు కేజీలు గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ముదివేడు ఎస్‌ఐ దిలీప్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, పోలీసులు రెడ్డిశేఖర్, సిద్ధేశ్వర, చక్రపాణి, వెంకటేశ్వరులు, శ్రీనివాసులు, ప్రసాద్ పేర్లను రివార్డు కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేశామన్నారు. రూరల్ సీఐ సత్యనారాయణ, తాలూకా సీఐ కళా వెంకటరమణ పాల్గొన్నారు.

చెరువులో పడి వృద్ధుడి మృతి

వాల్మీకిపురం, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): నాలుగు రోజుల క్రితం కనిపించకుండా పోయిన మతిస్థిమితం లేని ఓ వృద్ధుడి మృతదేహం మంగళవారం చెరువులో కనిపించింది. మండలంలోని చింతపర్తి ఆర్‌ఎస్ రోడ్డుకు చెందిన మర్రిపాడు వెంకటరమణ(65) నాలుగు రోజుల వాల్మీకిపురానికి వస్తూ కనిపించకుండా పోయాడు. కుటుంబీకులు పరిసర ప్రాంతాలలో గాలించినా ఆచూకీ తెలియలేదు. మంగళవారం ఉదయం విఠలం గ్రామ సమీపంలోని రామస్వామి చెరువులో మృతదేహం తేలియాడుతూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆ మృతదేహం వెంకటరమణదిగా గుర్తించిన అనంతరం పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎస్‌ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించండి

● కన్యకచెరువును పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నందలూరు/పెనగలూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : వాగులు, వంకలు, చెరువుల్లో నీటిమట్టాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. మొంథా తపాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని నందలూరు కన్యకచెరువును కలెక్టర్‌తో పాటు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, రాజంపేట సబ్‌కలెక్టర్ భావన, అడిషనల్ ఎస్పీ మనోజ్ రామ్‌నాథ్ హెగ్డే మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చెరువులు, వాగులు, కుంటల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించి నిర్దేశిత పునరావాస కేంద్రాల్లో తగిన వసతి, ఆహార సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గేవరకు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రజల భద్రతకు సంబంధించిన చర్యలను అమలు చేయాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నాగిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని భారత్‌గ్యాస్ సమీపంలో ఇళ్ల చుట్టూ నీరు చేరిన ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దారు అమరేశ్వరి, ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి మండలంలోని అధికారులు పాల్గొన్నారు.

పల్లంపాడు పరిస్థితిపై ఆరా..

భారీ వర్షాల వల్ల ప్రమాదకర పరిస్థితులు ఉన్న పెనగలూరు మండలం నర్సింగరాజపురం పంచాయతీలోని పల్లంపాడు గ్రామాన్ని పరిశీలించేందుకు మంగళవారం సాయంత్రం కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పెనగలూరు మండలంలో పర్యటించారు. కోడిచిన్నయ్యగారిపల్లె సమీపంలోని పల్లంపాడు ఆర్చి దగ్గర చెయ్యేరులో ప్రవహిస్తున్న వరద నీటి ప్రవాహంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్ పురం సర్పంచ్ సుజాత, సురేష్, జడ్పీటీసీ ఉదయగిరి పెద్దసుబ్బరాయుడు పల్లంపాడు పరిస్థితిపై కలెక్టర్, ఎస్పీలకు వివరించారు. తమ గ్రామాన్ని సోమశిల ప్రాజెక్టు వెనుకజలాల ముంపు ప్రాంతంగా గుర్తించి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించి మరో చోటుకు తరలించాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సోమశిల ప్రాజెక్టు వెనుకజలాల ముంపునకు గురై నష్టపరిహారం తీసుకుని మరో చోటుకు వెళ్లిపోయిన గ్రామాల రికార్డును చూసి ఈ గ్రామంపై కూడా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో రాజంపేట సబ్‌కలెక్టర్ భావన, ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్‌హెగ్డే, పెనగలూరు తహసీల్దారు అమరేశ్వరి, ఎస్‌ఐ బి.రవిప్రకాష్‌రెడ్డి, ఆర్‌ఐ రామ్మోహన్, విద్యుత్ ఏఈ ఆర్.ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కన్యకచెరువును పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కో ఆర్డినేటర్‌గా శివలక్ష్మి

రాయచోటి టౌన్, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కో ఆర్డినేటర్‌గా శివలక్ష్మిని నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె ప్రస్తుతం వీరబల్లి మండలం పెద్దివీడు రెడ్డివారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. ఏపీఎస్జీసీ జిల్లా కో ఆర్డినేటర్‌గా నియామక ఉత్తర్వులు అందుకున్న అనంతరం ఆమె జిల్లా విద్యాశాఖ అధికారిని కలిశారు. తనకు బాధ్యతలు అప్పగించినందుకు డీఈవో, ఎన్జీసీ రాష్ట్ర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థి వైద్యానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం

సుండుపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న నాగచైతన్య (14) అనే పేద విద్యార్థి చికిత్సల నిమిత్తం గ్రామస్థులు మంగళవారం రూ. 2 లక్షలు అందజేశారు. మండలంలోని భాగంపల్లి గ్రామ పంచాయతీ దిన్నెమీద బలిజపల్లెకు చెందిన నాగరాజు కుమారుడు నాగచైతన్య బోన్ కేన్సర్‌తో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. సుమారు రూ.60 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పెద్దబలిజపల్లె గ్రామస్తులు రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందజేసినట్లు జనసేన నేత రామాశ్రీనివాసులు తెలిపారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి విద్యార్థి ప్రాణాలు కాపాడేందుకు చేయూతనివ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసిన గ్రామస్తులకు బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రవీంద్ర, రుషి, మదన్‌మోహన్, సుబ్బరాం, నాగరాజా, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న పెద్ద బలిజపల్లివాసులు

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు కోడూరు విద్యార్థిని

రైల్వేకోడూరు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): అండర్ 19 రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీ పోటీల్లో షిరిడిసాయి జూనియర్ కళాశాల విద్యార్థిని బి. హారిక బంగారు పతకం, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని మేఘన వెండి పతకం, ప్రభుత్వ బాలికల స్కూలు విద్యార్థిని పి. జ్యోత్స్న, ధరణి స్కూలు విద్యార్థి బి. శ్రీనువాసులుకు కాంస్య పతకాలు సాధించారు. వీరిలో హారిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ఎస్‌వీకే స్పోర్ట్స్ కోచ్ శివాజీ మంగళవారం తెలిపారు.



హారిక

'మొంథా' పట్ల ముందస్తు చర్యలు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి ● నదీపరీ వాహక ప్రాంతాల పరిశీలనలో రాయచోటి ఆర్డీఓ శ్రీనివాస్, డీపీఓ రాధమ్మ

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ● సహాయక చర్యలకు సామగ్రిని సమకూర్చుకున్న అగ్నిమాపక సిబ్బంది

పీలేరు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ పట్ల అధికారులు అప్రమత్తమయ్యారు. నదీ పరీవాహక ప్రాంతాలు, చెరువులు, కుంటలు, ప్రమాదకర ప్రాంతాల్లో రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీసు, అగ్నిమాపక అధికారులు పరిశీలించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకెళితే...

రాయచోటి ఆర్డీఓ శ్రీనివాస్ మంగళవారం పీలేరు, కలకడ మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. బాలంవారిపల్లె వద్దనున్న గార్గేయ ప్రాజెక్టు, దొడ్డిపల్లె, పీలేరు, బోడుమల్లువారిపల్లె పంచాయతీల్లోని పింఛా నదీ పరీవాహక ప్రాంతాలు, పీలేరు అయ్యపనాయుని చెరువు, అగ్రహారం పెద్దచెరువులను పరిశీలించారు. సహాయక చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావం తగ్గు ముఖం పట్టే వరకు రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గ్రామంలోనూ లోతట్టు ప్రాంతీయులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. పింఛా నది ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని, నదిపై ఉన్న వంతెనల వద్ద పహారా ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటీవల నాలేవాండ్లపల్లె వద్ద ఓ యువకుడు పింఛా నదిలో చిక్కుకున్న ప్రాంతాన్ని సందర్శించి అక్కడి బ్రిడ్జిపై రాకపోకలను పూర్తిగా కట్టడి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు శివకుమార్, నీటిపారుదల శాఖ ఏఈ ఝాన్సీ, ఎస్ఐ రహీం, తదితరులు పాల్గొన్నారు.

బాహుదా నీటి ప్రవాహ పరిశీలన

కలకడ. అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): కలకడ-తువ్వపల్లి మార్గంలోని బాహుదా నది నీటి ప్రవాహన్ని రాయచోటి ఆర్డీఓ శ్రీనివాసులు పరిశీలించారు. అనుకోని సంఘటన జరిగితే సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని, పొంచివున్న గండం తప్పేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.




నాలేవాండ్లపల్లె వద్ద పింఛా నదిని పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు (పీలేరు) - సప్లైచానల్‌లో పాదలు తొలగిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో కలకడ, కేవీపల్లి తహసీల్దారులు మహేశ్వరీబాయి, నరేంద్రకుమార్, కార్యదర్శి దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కుషావతి ప్రవాహ ప్రాంతం...

పెద్దమండ్యం, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి) కుషావతినది ప్రవాహ ప్రాంతాన్ని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి రాధమ్మ పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమైన ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. సీజనల్ జ్వరాలు రాకుండా దోమల నివారణ కోసం గ్రామాల్లో ఫాగింగ్ చేయాలన్నారు. తుఫాన్‌తో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వర్షపునీటి ఉధృతికి ప్రమాదంలో వున్న రోడ్లు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. చెరువులు, నది పరివాహక ప్రాంతంలో తుఫాన్ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఎంపీడీఓ శ్రీధర్‌రావు, డిప్యూటీ ఎంపీడీఓ విమలకుమారి, కార్యదర్శులు, జనార్ధన, జగన్, శైలజ, సుబ్రమణ్యం, ఖాదర్‌బాష సద్దాంహుస్సేన్, లక్ష్మీప్రసన్న, మంజుభార్గవి, బాలాజీ, మహమ్మద్, గిరిష్, పద్మనాభం, భూపతి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా వుండాలి

నిమ్మనపల్లి, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): తుఫాన్ ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ రమేష్ పేర్కొన్నారు సిబ్బందితో కలిసి మూషూరు, బండ్లపై పంచాయతీల్లో పర్యటించిన ఆయన చల్లావారిపల్లిలో వర్షానికి రోడ్డు పైకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో నీటిని తొలగించాలని ఆదేశించారు. జాండ్రబైలు చెరువు నిండి నీరు పారుతుడడంతో ప్రమాదాలు జరగకుండా కంచె వేయించి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు, కార్యదర్శులు నాయక్, రఫి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సహాయక చర్యలకు సిద్ధం

మలకలచెరువు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను సహాయక చర్యల కోసం సిద్ధంగా ఉన్నామని ములకలచెరువు అగ్నిమాపక కేంద్రం అధికారి వీరభద్రారెడ్డి అన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో సహాయక చర్యల కోసం సామగ్రిని సమకూర్చుకున్నారు. ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం, బి.కొత్తకోట, తంబళ్లపల్లె తదితర ప్రాంతాల్లో తుఫాను సమస్యల్లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడేందుకు డీప్ డ్రైవర్స్, రెస్క్యూ బృందాలతో సిద్ధంగా ఉన్నామన్నారు. బాధితులు వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

సమన్వయంతో పర్యవేక్షణ

పీలేరు రూరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ ప్రభావంతో ఎక్కడా నష్టం వాటిల్లకుండా అన్ని శాఖలు సమన్వయంతో పర్యవేక్షణ చేయాలని ఎంపీడీఓ శివశంకర్ సూచించారు. కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ అధ్యక్షతన అన్ని శాఖల సమన్వయంతో ముందుకు పోతున్నామన్నారు. ఎంఈఓ, పీఆర్ ఏఈ ఆధ్వర్యంలో రెండు టీంలు ఏర్పాటు చేశామన్నారు. వీరు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు. మండల, గ్రామ స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి సచివాలయ సిబ్బందిని నియమించామన్నారు. ఎక్కడైనా ఇబ్బంది కలిగితే ప్రజలను తక్షణం ఆయా పంచాయతీ సచివాలయాలు, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వర్షాలతో మండలంలోని అన్ని చెరువుల్లోకి నీరు చేరిందని, కొన్ని చెరువులు మొరవలు పోతుండగా మరికొన్ని తొనికిసలాడుతున్నాయన్నారు. చిన్న పిల్లలను వాగులు, వంకలు, చెరువుల వద్దకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.




చల్లావారిపల్లిలో కాల్వలను పరిశీలిస్తున్న అధికారులు (నిమ్మనపల్లి) - సామగ్రిని సమకూర్చుకుంటున్న ములకలచెరువు అగ్నిమాపక కేంద్రం అధికారి వీరభద్రారెడ్డి

సొసైటీ అధ్యక్షుడు రెడ్డి షంషీర్‌కు సన్మానం



హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడిని సన్మానిస్తున్న టీడీపీ నేతలు

మదనపల్లె అర్బన్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): కొత్తగా ఎన్నికైన హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి షంషీర్‌ను మంగళవారం టీడీపీ నేతలు సన్మానించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ, టీడీపీ నేతలు జేసీబీ వేణు, పోతబోలు సుధాకర్, సిమెంట్ రమణ, షబ్బీర్, నవీన్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి మహేష్‌కుమార్, డైరెక్టర్ రెడ్డిరాయల్ తదితరులు పాల్గొన్నారు.

కదిరెప్పనాయుని చెరువు వద్ద గ్రామోత్సవం



బి.కొత్తకోట,అక్టోబరు 28(ఆంధ్ర జ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు కదిరెప్ప నాయుని చెరువు నిండి మొరవపోవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, మంగళవారం చెరువు వద్ద గ్రామో త్సవం చేశారు. మహిళలు సహా పెద్దసంఖ్యలో మేళతాళాలతో చెరువు వద్దకు చేరుకుని పాత ఆచారాల మేరకు పూజలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాన్ని చల్లగా చూడాలని గంగమ్మకు మొక్కులు చెల్లించారు.

ఆర్ఎంపీ క్లినిక్‌లో స్కానింగ్ చేసినట్లు నిర్ధారణ

● నేహా స్కానింగ్ సెంటర్ సీజ్



నేహా స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేస్తున్న వైద్య అధికారులు

ప్రొద్దుటూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీ క్లినిక్‌లకు స్కానింగ్ మిషన్ తీసుకెళ్లి అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారని నిర్ధారణ అయ్యిందని, ఆమేరకు సీఎస్ఆర్ నర్సింగ్‌హోమ్‌లోని నేహ స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గీత, డెమో భారతి తెలిపారు. గాంధీరోడ్డులోని సీఎస్ఆర్ నర్సింగ్ హోమ్‌లో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడంపై గతంలో ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో పాటు కొందరు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా మంగళవారం విచారణ చేపట్టామని వారు వెల్లడించారు. స్కానింగ్ మిషన్‌ను కేవలం రిజిస్టర్ సెంటర్‌లో మాత్రమే నిర్వహించాలన్నారు. లింగనిర్ధారణ చేసిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కుమారి, కన్సల్టెంట్ పాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను అదుకోవాలి : సీపీఐ



మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి అంజనప్ప

మలకలచెరువు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి అంజన్న డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో మంగళవారం రైతులను ఆదుకోవాలని చేపట్టిన నిరసనలో ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా వేరుశగన, మొక్కజొన్న, టమోటా పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వర్షానికి పంటలు తడిసి ముద్దయ్యాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి నిజాముద్దీన్, నేతలు ఎండ్లపల్లె వెంటకరమణనాయుడు, ఉత్తన్న, రమణప్ప, కృష్ణప్ప, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

40 ఎర్రచందనం దుంగలు పట్టివేత

● ముగ్గురు అరెస్టు, కీలక వ్యక్తి పరార్ ● ఎర్రచందనం తరలిస్తే కఠిన చర్యలు : డీఎఫ్ఓ



ఎర్రచందనం దుంగలు, నిందితులను చూపుతున్న కడప డీఎఫ్ఓ వినీత్‌కుమార్

వేంపల్లె, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె అటవీశాఖ రేంజ్ పరిధిలోని గిడ్డం గివారిపల్లె సమీపంలోని బోళ్లగొంది చెరువు అటవీ ప్రాంతంలో 40 ఎర్రచందనం దుంగలను అటవీ అధికారులు పట్టుకున్నారు. ప్రత్యేక ప్రణాళిక ద్వారా దుంగలు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేశారు. ఇందులో కీలక వ్యక్తి పరారయ్యాడు. మంగళవారం వేంపల్లె అటవీశాఖ రేంజ్ కార్యాలయలో కడప డీఎఫ్ఓ వినీత్‌కుమార్ వివరాలు వెల్లడించారు. బోళ్లగొందిచెరువు ప్రాంతంలో ఎర్రచందనం దుంగలు నరుకుతున్నారన్న సమాచారంతో వేంపల్లె అటవీ అధికారులు తనిఖీ చేపట్టారన్నారు. గొరివి కనుమ వద్ద దుంగలు నరికి రవాణా చేసేందుకు సిద్ధం చేస్తుండగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. సత్యసాయి జిల్లాలోని తలుపుల మండలానికి చెందిన పలువురు వ్యక్తులు ఈ ఎర్రచందనం చెట్లు నరికివేతలో పాల్గొన్నారన్నారు. వేముల గొందికి చెందిన పి.మల్లికొండ, కాయలపల్లెకు చెందిన వీరాంజనేయులు, చిన్నన్నవారి పల్లె వాసి చెన్నకేశవను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. కాయలపల్లె గ్రామానికే చెందిన మనోహర్‌నాయుడు పరారయ్యాడని, దుంగలను స్థానిక అటవీ కార్యాలయానికి తరలించి నిందితులను తిరుపతి కోర్టులో హాజరుపర్చనున్నట్లు డీఎఫ్ఓ ప్రకటించారు. కాగా, ఎర్రచందనం నరికి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎఫ్ఓ హెచ్చరించారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. దాడుల్లో ఎఫ్ఆర్ఓ బాలసుబ్రమణ్యం, డీఆర్ఓ వెంకట సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ రక్షణ.. భవిష్యత్తును కాపాడే బాధ్యత

కడప ఎన్జీఆర్ సర్కిల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అటవీ రక్షణ అనేది ఉద్యోగం మాత్రమే కాదు అది మన భవిష్యత్తును కాపాడే బాధ్యత అని జిల్లా అటవీ అధికారి వినీత్‌కుమార్ పేర్కొన్నారు. ఏపీ అటవీ అకాడమీ నిర్వహిస్తున్న ఫారెస్ట్ ట్రైనింగ్ సెషన్‌ను మంగళవారం నగరవనంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఫారెస్టు ఆఫీసరు తన ఫీల్డ్‌లో నిబద్ధతతో పనిచేస్తేనే ప్రకృతి సమ తుల్యం ఇస్తుందన్నారు. జిల్లాలోని అటవీ రకాల గురించి, బయోడైవర్సిటీ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 12వ బ్యాచ్‌కు చెందిన ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు, 13వ బ్యాచ్‌కు చెందిన ఫారెస్టు బీట్ ఆఫీసర్లు, రాజమ హేంద్రవరానికి చెందిన ఏసీఎఫ్‌లలతో పాటు జిల్లాలోని రేంజర్లు, డిప్యూటీ రేంజర్లు తదితరులు పాల్గొన్నారు.

వెలవెలబోయిన టమోటా మార్కెట్



మలకలచెరువు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): రోజూ టమోటాలు, రైతులు, టమోటాలు తీసుకొచ్చే వాహనాలతో కిక్కిరిసిపోయే ములకలచెరువు టమోటా మార్కెట్ మంగళవారం వెలవెలబోయింది. మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న వర్షానికి టమోటాలు చాలా తక్కువగా వచ్చాయి. దీంతో టమోటా మార్కెట్ బోసిపోయింది. రోజూ రైతులు వందలాది వాహనాల్లో టమోటాలు తీసుకొచ్చి విక్రయిస్తారు. అయితే తుఫాను ప్రభావంతో రైతులు టమోటాలను కోయలేదు. దీంతో మార్కెట్‌కు టమోటాలు అమ్మకానికి రాలేదు. వర్షం కారణంగా 50 వాహనాల టమోటాలు మాత్రమే అమ్మకానికి రావడంతో మార్కెట్ వెలవెలబోయింది.

తెగుళ్ల నివారణపై సూచనలివ్వాలి



సిబ్బందికి సూచనలిస్తున్న డీఏఓ శివనారాయణ

కలకడ, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): పంట తెగుళ్ల నివారణపై రైతులకు సూచనలివ్వాలని డీఏఓ శివనారాయణ అధికారులను ఆదేశించారు. కలకడ ఎంఏఓ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ వరుస వర్షాలతో దెబ్బతిన్న పంట నష్ట ప్రాథమిక అంచనాను ఏపీఏఐఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. సిబ్బంది క్షేత్ర స్థాయికి వెళ్లి రైతుకు వాట్లిన నష్టం వివరాలను ప్రభుత్వానికి నివేదించాలన్నారు. వర్షాలకు వరి పంట తడిసి మొలకెత్తకుండా రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అనంతరం దేవళ్లపల్లె పంచాయతీలో కందిపంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓలు శ్రీనివాస్, నవంత్‌బాబు, వీఏఏలు పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి ఓబీసీ నేతల సన్మానం

మదనపల్లె అర్బన్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): ఈనెల 12న నిర్వహించిన ఓబీసీ సెమినార్ జ్ఞాపికను మంగళవారం హైదరాబాదులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఓబీసీ సౌత్ ఇండియా అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు కలిసి సన్మానించారు. ఓబీసీ కులాలవారు అన్ని వర్గాల్లో రాణించాలన్నారు. రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, ప్రొఫెసర్ కోదండరాం, అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్ కేజీ కృష్ణమూర్తికి జ్ఞాపికలను అందజేశారు. ఓబీల వెంట ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ

మదనపల్లె అర్బన్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర అన్నారు. రూరల్ సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ప్రజలు అత్యవసరాలకు మాత్రమే బయటకు రావాలన్నారు. చెరువుల, నదులు, వంకలు, వాగులు వద్దకు వెళ్లరాదన్నారు. ఇప్పటికే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని నష్టం జరగకుండా చూడాలన్నారు. భద్రత విషయంలో ఆటోలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయించామన్నారు. ప్రమాదాలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అధికారులు అప్రమత్తమై ఉండాలన్నారు.

రైతులు జాగ్రత్తగా ఉండాలి



వరి పంటను పరిశీలిస్తున్న దృశ్యం

వాల్మీకిపురం, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): తుఫాను, భారీ వర్షాల సూచనల నేపథ్యంలో రైతులు తమ పంటల విషయమై అప్రమత్తంగా ఉండాలని అగ్రికల్చర్ డీఏఓ శివనారాయణ పేర్కొన్నారు. మంగళవారం వాల్మీకిపురం, చింతపర్తి తదితర ప్రాంతాల్లో వరి పంటలను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. వరి సాగు విస్తీర్ణం, దిగుబడులు, పంట కోతల విషయమై రైతులతో అడిగి తెలుసుకున్నారు. పంట దిగుబడుల సంరక్షణలో రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ నాగప్రసాద్, ఏఓ మురళీమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ముసురేసిన మొంథా తుఫాన్



బాహుదా కాల్వ ప్రవాహం వద్ద ముళ్ల కంచెలు వేసిన దృశ్యం

వాల్మీకిపురం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా వరి, టమోటా పంటలు దెబ్బతిన్నాయి. మూగలమర్రి, చింతపర్తి, మంచూరు, తదితర ప్రాంతాల్లో బాహుదా నది ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రెవెన్యూ అధికారులు, పోలీసులు అప్రమత్తమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే నిండిన చెరువులు, వాగుల చెంత రెవెన్యూ అధికారులు, పోలీసులు నిఘా పెట్టి గ్రామీణులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. చింతపర్తి నుంచి నిమ్మనపల్లెకు వెళ్లే మార్గంలోని జాతీయ రహదారి సమీప బాహుదా కాల్వ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇరువైపులా వాహనాల రాకపోకలను నిలిపి ముళ్లకంచెను ఏర్పాటు చేసి పోలీసు హెచ్చరిక బోర్డులను పెట్టారు. తహసీల్దార్ పామిలేటి బాహుదా కాల్వ ప్రాంతాలు, చెరువులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ వీడే దాకా అత్యవసమైతే తప్ప ఇళ్లు విడిచి వెళ్లరాదని తెలియజేశారు. సీఐ రాఘవరెడ్డి, ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది సహాయంతో మండల వ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. బాహుదా కాల్వ ప్రవాహ ప్రాంతాల్లో పోలీసు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల రక్షణార్థం సూచనలు చేస్తూ చర్యలు చేపట్టారు.

కూలిన వృక్షం తొలగించి దారి ఏర్పాటు



దారిలో అడ్డంకులు తొలగిస్తున్న అధికారులు

మదనపల్లె టౌన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం కొత్తవారి పల్లె పంచాయతీలో ఓ వృక్షం కూలి రాకపోకలకు అడ్డంకిగా మారడంతో అధికారులు తొలగించి మార్గం ఏర్పాటు చేశారు. మంగళవారం రెడ్డివారిపల్లె వద్ద ఓ వృక్షం కూలడంతో మూడు గ్రామాలకు వెళ్లే దారి మూసుకుపోయింది. దీంతో ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, కొత్తవారిపల్లె కార్యదర్శి విజయకుమారి వెళ్లి ఎక్సవేటర్‌తో కూలిన వృక్షాన్ని పక్కకు తొలగించారు. గ్రామస్థుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలు సిద్ధం

- మదనపల్లెలో కమిషనర్ ప్రమీల
- గుర్రంకొండలో డీఎల్‌డీఓ లక్ష్మీపతి పరిశీలన

మదనపల్లె టౌన్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మొంథా తుపాను ప్రభా వ బాధితులకు ప్రత్యేకించి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని రకాల వసతులు, భోజనం, చివరకు జనరేటర్లు సైతం అమర్చారు. ఎక్కడి కక్కడ పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థ ల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. మదనపల్లెలో ఆరు, గుర్రంకొండ, ములకలచెరువులో రెండు చొప్పున పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ విషయమై



హోప్ మున్సిపల్ హైస్కూల్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ ప్రమీల

మదనపల్లె మున్సిపల్ కమిషనర్ ప్రమీల పట్టణం లో ఏర్పాటు చేసిన ఆరు పునవాస కేంద్రాలను పరి శీలించారు. హోప్ మున్సిపల్ హైస్కూల్ వద్ద ఆశ్ర యం పొందిన ముగ్గురు మహిళలను పరామర్శిం చిన ఆమె వారికి అందుతున్న ఏర్పాట్ల గురించి అడి గి తెలుసుకున్నారు. తుపాను ముందస్తు చర్యల్లో భాగంగా ట్రీ కట్టర్స్, రెస్క్యూ సిబ్బంది సిద్ధంగా వుం చామన్నారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆటోలో ప్రచారం చేస్తున్నామని, ఆరు ఎక్సకవేటర్లు, ఒక హి



గుర్రంకొండలో పునరావాస కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌డీఓ లక్ష్మీపతి

టాచిని బాహుందా ప్రాంతాల్లో సిద్ధం చేసి వుంచామ న్నారు. కోమ టివానిచెరువుకట్ట పరిస్థితి ఎప్పటిక పుడు తెలుసుకుంటున్నామన్నారు. ఇక్కడ ఆశ్ర యం పొందే వారికి మూడు పూటలా భోజనం అందిస్తామన్నారు.

గుర్రంకొండలో డీఎల్‌డీఓ...

గుర్రంకొండ, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): గుర్రంకొం డ, తరిగొండ జడ్పీ హైస్కూల్‌లో రెండు పునరావా స కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో ఇబ్బంది పడే ప్రజలు పునరావాస కేం ద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌డీఓ లక్ష్మీపతి కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పరమేశ్వ రరెడ్డి, కార్యదర్శులు శ్రీహరి, నిస్సార్, నేతలు జగదీ ష్, ఎల్లుట్ల మురళీ, చలమారెడ్డి, ఇక్బాల్‌ఖాసీం, బాబాజాన్, తస్వీర్, మౌలా, హుస్సేన్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మలకలచెరువు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): బురకా యలకోట పెద్ద చెరువు వద్ద నివాసిత ఇళ్లను పరిశీ లించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ హరినారాయణ, తహసీల్దార్ ప్రదీప్, ఎస్ఐ నరసిం హుడు సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకా శం ఉన్నందున ములకలచెరువు, బురకాయలకోట జడ్పీ హైస్కూళ్లలో రెండు పునసావాస కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. మొరవపోతున్న మద్దినాయ నిపల్లె పెద్దచెరువును పరిశీలించారు. చెరువుకు ఉన్న రెండు మొరవలు రోడ్డుపై వెళ్తుండడంతో వాహనదారులు జాగ్రత్తగా రాకపోకలు సాగించాల



బురకాయలకోట పెద్దచెరువు వద్ద నివాసాలను పరిశీలిస్తున్న అధికారులు

ని సూచించారు. ఇబ్బందులు కలిగితే ఎంపీడీఓ, తహసీల్దార్, సచివాలయాల్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

మూడు చోట్ల పునరావాస కేంద్రాలు...

నిమ్మనపల్లి, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): తుఫాన్ ప్రభావంతో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా వుండాలని ఎంపీడీఓ రమేష్ పేర్కొన్నారు. తుఫాన్ ధాటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా మూడు చోట్ల పురావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. నిమ్మనపల్లి, కస్తూర్బా, రెడ్డివారిపల్లి జడ్పీ హైస్కూళ్లలో పురావాస కేంద్రాలను ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. కేంద్రాల్లో నీరు, భోజనం, దుప్పట్లు చాపలు సమకూర్చామన్నారు. ఎంఈఓ-1 పద్మావతి, ఎస్ఐ తిప్పేస్వామి, డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు, టీడీపీ నేతలు రాజన్న శ్రీపతి పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో రెండు కేంద్రాలు...

బి.కొత్తకోట, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏపీ మోడల్‌స్కూల్, గోళ్లపల్లి జడ్పీహైస్కూళ్లలో పునరా వాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ బావాజాన్ తెలిపారు. విద్యుత్, తాగునీరు, మందు లు, సురక్షిత భవనాలు, షెల్టర్ కోసం వచ్చే వారికి కావాల్సిన సౌకర్యాలపై అధికారులతో కలిసి పరిశీ లించారు. తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటుచేసి సిబ్బందిని అందుబాటులో ఉం చారు. గుమ్మసముద్రం చెరువు మొరవ కొనసా గిం ది. మండలంలోని చెరువులు దాదాపుగా నిండాయి.



బి.కొత్తకోట తహసీల్దార్ బావాజాన్‌తో చర్చిస్తున్న సీఐ గోపాల్‌రెడ్డి

కురబలకోటలో....

కురబలకోట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): తు ఫాన్ ప్రభావంతో ప్రజలు ఇళ్లకే పరిమితమ య్యారు. మండలంలోని అంగళ్లు సమీప మల్లేశ్వర మ్మ చెరువును ఎంపీడీఓ గంగయ్య, తహసీల్దార్ ధనంజయ, ఎంఈఓ ద్వారకనాథ్, ఎస్ఐ దిలీప్ పరి శీలించారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలు, సచివాలయాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి అధికారులకు విధులను కేటాయించారు.

పునరావాస కేంద్రం పరిశీలన

తంబళ్లపల్లె, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో తంబళ్లపల్లె ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. తహసీల్దారు శ్రీనివా సులు, ఎస్ఐ ఉమామహేశ్వర్‌రెడ్డి సిబ్బందితో కలసి పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిం చారు. ఏమైనా సమస్యలుంటే 7989833068 నెంబరుకు సంప్రదించాలని సూచించారు. వారి వెంట ఆర్ఐ ముద్దుక్రిష్ణ, వీఆర్ఓ నాగరాజు, కానిస్టేబుళ్లు తదితరులున్నారు.

డీఈఓకు ఫిర్యాదు

పీలేరు రూరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ తాకిడికి ప్రభుత్వం శెలవు ప్రకటించినా కొన్ని పాఠశాలలు తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ డీఈఓకు ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు అమృత్ జేత ఫిర్యాదు చేశారు. ఆయన పీలేరులో విలేకరులతో మాట్లాడుతూ పీలేరు ఎంఈఓ కొన్ని పాఠశాలల కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. శెలవు దినాల్లో తరగతులు నిర్వ హించడంపై మండల అధికారుల దృష్టికి తీసుకె ళ్లినా పట్టించుకోలేదని, డీఈఓకు ఫిర్యాదు చేయ డంతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

ఏజీపీగా అడ్వకేట్ రమణ



కలికిరి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏజీపీగా వాల్మీకిపురం అడ్వకే ట్ జి.రమణను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వాల్మీకిపురం మండలం మూరేవాం డ్లపల్లె పంచాయతీ వాసి రమణ 1998 నుంచి వాయల్పాడు కోర్టులో సివిల్, క్రిమినల్ కేసులు వాదిస్తూ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. బాధ్యత లు తీసుకున్నప్పటి నుంచీ మూడేళ్ల వరకూ ఆయన ఏజీపీగా కొనసాగనున్నారు. ప్రభుత్వం తరపున సివిల్ వివాదం కేసులను చేపడతారు. గౌరవ వేతనం చెల్లించనున్నట్లు పేర్కొంటూ న్యాయ, శాసన వ్యవహారాల శాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఆదేశాలు జారీ చేశారు.

బస్సుల రాకపోకలు ప్రారంభం

పెద్దమండ్యం, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి) గాలివీ డుకు ఆర్టీసీ బస్సులు రాకపోకలు ప్రారంభమ య్యాయి. పెద్దమండ్యం - గాలివీడు మార్గంలో ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల ఉధృతికి కుషావతినదిపై రోడ్డు ధ్వంస మైంది. దీంతో వారం రోజులు మదనపల్లి 2 డిపో నుంచి పెద్దమండ్యం, గాలివీడుకు వచ్చే బ స్సులు స్థానిక పోలీసు స్టేషన్ వరకు వచ్చి తిరి గి వెళ్లాయి. స్పందించిన పెద్దమండ్యం సర్పంచ్ బాష చర్యలు చేపట్టారు. ధ్వంసమైన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దీంతో ఈ మార్గంలోని ఆర్టీసీ బస్సులు పెద్దమండ్యం మీదు గా గాలివీడుకు పోతున్నాయి.

రోజంతా చిరుజల్లులే

గుర్రంకొండ, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మండ ల వ్యాప్తంగా మంగళవారం ఉదయం నుంచి మొంథా తుఫాన్ ప్రభావంతో చిరుజల్లులు పడ్డా యి. దీంతో జనజీవనం ఇళ్లకే పరిమితమయ్యా యి. ఉదయం నుంచి కురుస్తున్న తుంపర్లతో పశువులు, గొర్రెలు, మేకలు మేత కోసం ఇబ్బంది పడ్డాయి. వ్యవసాయంలో టమోటా, పూల పం టలు సాగు చేసిన రైతులు కాయలు కోయడా నికి కూలీలు రాక నానాకష్టాలు పడుతున్నారు. మొంథా తుఫాన్‌తో టమోటా తోటలు చాలా వరకు దెబ్బతిన్నాయి. ఇలానే తుంపర్లు కురిస్తే రైతులు తీవ్రంగా నష్టపోనున్నారు.

ఎంఈఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి

పీలేరు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): పీలేరులో విద్యా శాఖ ఉప కార్యాలయాన్ని ఏర్పాటు చే యాలని రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం రా ష్ట్ర కౌన్సెలర్ తాటిపర్తి గంగాధరం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీలేరులో ఆయన మాట్లాడుతూ మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేసే యోచనలో ఉన్న ప్రభుత్వం, అదే సమయంలో పీలేరులో ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. పీలేరులో ఉప విద్యాశాఖాధి కారి కార్యాలయం రావడం వలన ఈ ప్రాంతం లో విద్యాభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

నేలరాలిన టమోటా



కలకడ మండలంలో నేలరాలిన టమోటా

కలకడ, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): వరుస వర్షాలకు పండిన టమోటాలు నేల రాలాయి. మండలంలో ఖరీఫ్‌లో 2 వేల ఎకరాలకు పైచిలుకు సాగు చేశారు. ఎకరానికి రూ. 2.5 లక్ష లు దాకా పెట్టుబడి అయితే ప్రస్తుతం ధరలు ఆశాజనకంగా లేవని రైతన్నలు వాపోతు న్నారు. దీనికి తోడు ప్రకృతి అనుకూలించక పంటకు తెగుళ్ల తాకిడి ఎక్కువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందగా ఇప్పటి వానలకు కాపు చేతికి అందడం లేదని వాపోతున్నారు. నిలిచిన కాయలను కోయించినా అందులో రంధ్రాలు, పగు ళ్లు ఉన్నవి సగానికి సగం పోగా మిగిలిన సరుకును మార్కెట్‌కు తరలించగా అందిన డబ్బు కూలీలు, రవాణా, గేటుకు సరిపోవడం లేదన్నారు. దీంతో లక్షలాది రూపాయల నష్టాలను మూట గట్టు కుంటున్నామని వాపోతున్నారు. అధికార యంత్రాంగం పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించాలని రైతులు కోరుతున్నారు.

ఎంపీటీసీలు హాజరవుతారా?

- నేడు బి.కొత్తకోట మండలమీట్
- అవిశ్వాసం నేపథ్యంలో అనుమానాలు

బి.కొత్తకోట, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట మండల సమావేశానికి ఎంపీటీసీ లు హజరవుతారా అని పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బుధవారం మండలమీట్ నిర్వహించాలని ఎంపీడీఓ షుకూర్ మండల అధికారులకు సమాచారం ఇచ్చారు. ఉద యం 11 గంటలకు సమావేశానికి హాజరు కావాలని కోరారు. అయితే సర్వసభ్య సమావేశం జరగడం అనుమానంగా కనిపిస్తోంది. ప్రస్తుత ఎంపీపీ లక్ష్మీనరసమ్మ సహా ఎంపీటీసీ సభ్యులందరూ వైసీపీకి చెందినవారే. అప్పట్లో గుమ్మసముద్రం ఎంపీ టీసీ సభ్యురాలైన లక్ష్మీనరసమ్మను ఎంపీపీగా నియమించారు. కాలక్రమంలో ఆ పార్టీ మండల స్థాయిలో జరిగిన పరిణామాల కారణంగా ఎంపీటీసీ సభ్యులందరూ ఏకమై ఎంపీపీ లక్ష్మీనరసమ్మను వ్యతిరేకిస్తూ పలు మండలమీట్‌లకు డుమ్మా కొట్టారు. పద వుల రక్షణ కోసం తర్వాతి సమావేశాలకు హాజరై ఎంపీపీ లక్ష్మీనరసమ్మపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. పంచాయతీరాజ్ నిబంధనల మేరకు నాలుగేళ్లలోపు అవి శ్వాసం పెట్టి పదవీచ్యుతురాలిని చేసే అవకాశం లేకపోవడం వేచి చూశారు. ఈ సెప్టెంబరుకు నాలుగేళ్లు పూర్తి కావడం అవిశ్వాసం వ్యవహారం మళ్లీ తెరమీదికి వచ్చింది. అక్టోబరు ప్రారంభంలో మరోసారి వీరు ఉన్నతాధికారులను కలిసి అవిశ్వాస తీర్మానంపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో నవంబరు 12న మండలపరిషత్ కార్యాలయంలో అవిశ్వాసతీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నట్లు సమాచారం. ఇందు కు సంబంధించి అందరు సభ్యులకు త్వరలో నోటీసులు అందనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం నిర్వహించ తలపెట్టిన మండలమీట్‌కు ఎంపీపీ లక్ష్మీనరసమ్మ మినహా ఎంపీటీసీలు అందరూ గైర్హాజరు అవుతారని భావిస్తున్నారు.

ప్రమాదకర చెట్టు తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పెద్దతిప్పసముద్రం అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీఓ కార్యాలయం ప్రధాన గేటు వద్ద ప్రమాదకరంగా ఉన్న ఎండిపోయిన వృక్షాన్ని అధికారు లు ఎట్టికేలకు తొలగించారు. ఈ నెల 27న ఆంధ్రజ్యోతి పత్రికలో 'పొంచిఉన్న ప్రమాదం' అన్న శీర్షికన కథనం ప్రచురి తమవడంతో స్పందించిన అధికారులు వృక్షాన్ని మంగళవారం తొలగించారు.

PUBLIC NOTICE

Under instructions from my client The Branch Manager,M/s Shriram Finance Ltd, B-Kothakota Branch, issue the Trade Loan Smt. Y.Vineela, W/o Y.Sreedhar residing at Plot No.97, Navodaya Colony, Valasapalle, H/o, Madanapalle Mandal, Annamayya District. By keeping of her property more fully described here under are security by way of Regd. Mortgage as such if anybody have any claims, charges, mortgages, sale agreements, Court attachments etc. Shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind on my client in this regard. **SCHEDULE:** Annamayya District, Madanapalle Sub- District, Madanapalle Mandal, Basinikonda Gramam and Grama Panchayat, near Sadasiva Nagar, Lakshmi Nagar Colony, S.No.718-2 Paiki, Ac.5.20 cents paiki, house Plot No.112 and 113 vacant sites. **Bounded on:** East: 20 feet width road, West: Plot No.102 and 103 sites, North: Plot No.114 site, South:Plot No.111 site. Within this area measuring East-West both side 47.6 feet or 14.48 meters, North-South both side 46 feet or 14.03 meters, in total area 242.77 Square yards site.

G. JANARDHANA REDDY, B.A.,B.L.,
Advocate, Madanapalle

In the Court of the Prl. Senior Civil Judge, Madanapalle
O.E.P.No. 91/2016
O.S.No. 258/2008

డిక్రి హోల్డర్: జె.లక్ష్మిసుజాత

V/s

జె.డి.ఆర్.: మనేరి బాబు

బహిరంగ వేలము

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా! క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కనిన కోర్టు నందు 17.11.2025న తేదీన ఉదయము 10.30 గంటల నుండి సాయంత్రము 5.00 గంటలలోపు వేలము జరుపబడును. ఎవరైననూ వేలము నందు పాల్గొనువారు కోర్టు షరతులకులోబడి పాల్గొనవచ్చును. క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తికి ఇ.సి. 01.01.1987 నుండి 24.08.2016 వరకు దాఖలు చేయడమైనది. ఇ.సి. ప్రకారము జె.డి.ఆర్. అయిన మనేరి బాబు, డి.హెచ్.ఆర్.కు వుంచిన రిజిష్టరు ఆయకము మినహా వేరే తాకట్లు లేవు. మార్ట్‌గేజ్‌కు లోబడి వేలము కావలయును.

షెడ్యూలు: అన్నమయ్య డిస్ట్రిక్ట్ (పూర్వపు చిత్తూరు జిల్లా) మదనపల్లె సబ్ డిస్ట్రిక్ట్, మదనపల్లె మండలము S.No. 115-1 మదనపల్లె టవున్, వాల్మీకి వీధి, D.No.9-118, Old House, RCC Roofed house. Bounded on: **East:** Penchupadu Road, **West:** House of Pakala Munuswamy and Nagamma, **North:** The House of Bala Thimmanna and Lakshmamma, **South:** Road, within the above boundaries. East to West: on Southern side: 31 feet or 9.451 meters, on Northern side: 23 feet or 7.012 meters, North to South: on Eastern side: 3 feet or 0.915 meters, on Western side: 15 feet or 4.573 meters. with in the baove measure-ments the total extent is 243 Sqft. or 27 Sqrds, Including the constructions, Foundations, walls, consutructed upto slab roof level Joint share 1/2 share in western side wall and Joint 1/2 share in Northern side wall and full share in Eastern side and Southern side walls.

D.Hr. Value: Rs. 6,00,000/-
Amins Value: Rs. 3,25,000/-
J.Dr Value: Not Furnished

By Order of the Court

ఎం.చైతన్యకుమార్, B.A., B.L.,
పి.వి.ప్రసాద్, B.Com., B.L.,
అడ్వకేట్స్, మదనపల్లె